రాజకీయ బాధితుల సహాయనిధి —2-వ పేజీ

ఆజాద్-వేవెల్ సమావేశం —1వ పేజీ

గాంధిజీ నవ్య ప్రపంచ వ్యవస్థ —3-వ పేజీ

రాజాజీ కొత్త ధోరణి —2-వ పేజీ

ఆంధ్రపత్రిక.

The Andhra Patrika, Madras. | Regd. No. 1118. | Vol 32. | MONDAY. 10th September, 1945. | No. 135. | వెల ఒకఅణా | Founder : K. Nageswara Rao.

316331

కాంగ్రెస్ విషయంలో కమ్యూనిస్టుల ప్రతికూలప్రవర్తన ఋజువైంది

త్వరలో ఆజాద్ వేవెల్ సమావేశం

కార్మిక సభ్యుల రాయబారం

ఇండియామంత్రి అంగీకారం

లార్డు, సెప్టెంబరు 8: పార్లమెంట్ కార్మికసభ్యుల రాయబారవర్గంతో సంప్రదింపడానికి ఇండియామంత్రి పెథిక్ లారెన్స్ ఒప్పుకున్నాడని రాయిటర్ రాజకీయవిలేఖరి వ్రాస్తున్నాడు. ఈ రాయబార సభ్యులు సెప్టెంబరు 15-వ తేదీనితో ప్రారంభమయే వారంలో ఇండియామంత్రిని దర్శిస్తారు. రెజినాల్డ్ సోరెన్సన్ విలియంజోలీల ఆధ్వర్యంకిందరాయబారవర్గం వెళ్లుతుంది.

ఏకాంతంగా మాట్లాడి ఒకరిభావాలు మరొకరు తెలుసుకోడానికి చూడనివ్వవలసిందని కార్మికసభ్యులు ఇండియామంత్రిని కోరారు. ఇండియామంత్రి అంగీకరించాడు.

యు. పి. కమ్యూనిస్టులపై శిక్షణ చర్య

లక్నో, సెప్టెంబర్ 8: కమ్యూనిస్టులపై శిక్షణచర్య జరపడానికి యు. పి. రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ నిర్ణయించింది. రాష్ట్రంలోని జిల్లా, నగర, తహశీల్ కాంగ్రెసు కమిటీలకు కమ్యూనిస్టుల జాబితాలు పంపవలసిందని రాష్ట్ర కాంగ్రెసు ఉత్తరువులు జారీచేస్తున్నది. రాష్ట్రంలో మొత్తం 100 మందికి మించి కమ్యూనిస్టులు వుండరు. అక్టోబరు 6 తేదీ తర్వాత శిక్షణ చర్యలు అమలు జరగవచ్చు. రాష్ట్ర కాంగ్రెసు కమిటీలో 30 మంది కమ్యూనిస్టులు వుంటారు.

బోస్ మరణం విషయమై అపనమ్మకం

సింగపూరు, సెప్టెంబరు 8: సింగపూర్‌లోని భారతీయులు బోస్ మరణవార్తను నమ్మడంలేదు. సుభాస్‌బోస్ వున్నట్లే వుండి హఠాత్తుగా మాయమైనాడని ఆయన అనుచరులు, చాలమంది ఇతరభారతీయులు అనుకుంటున్నారు. టోకియోరేడియో ఆయన మరణవార్తను ప్రకటించగానే విని, ఇక్కడ చాలమంది విలపించారు.

వైస్రాయి తిరిగిరాగానే జరుగగలదని ఢిల్లీవర్గాల అభిప్రాయం

పూనాలో కార్యవర్గం చర్చించే విషయాలు

(ఆంధ్రపత్రిక' విలేఖరి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9: పూనాలో జరుగనున్న కాంగ్రెస్ కార్యవర్గ సమావేశములో సిమ్లా సభానంతరము కాంగ్రెస్ అధ్యక్షునకూ రాజప్రతినిధికీ జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు చర్చకువస్తవని తెలుస్తూ ఉన్నది. రాజప్రతినిధి లార్డు వేవెల్ లండన్ వెళ్లటానికి ముందు ఆజాద్‌కు ఒక దీర్ఘలేఖ వ్రాసినాడు. ఈ జాబుకూడా పరిశీలనకు వస్తుంది.

ఆజాద్ అనేక విషయాలమీద రాజప్రతినిధితో ఉత్తర ప్రత్యుత్తరములను జరిపిఉన్నాడు. రాజకీయ ఖైదీలు, విచారణలేక నిర్బంధింపబడిన కాంగ్రెస్‌వాదులు, భారత రాజకీయ సమస్యలు ఇత్యాది విషయములకే ఈ లేఖలు ముఖ్యంగా సంబంధించి ఉన్నవి.

కొందరు ఖైదీలు యావజ్జీవ కారాగార వాసమును అనుభవింప వలసినదిగా శిక్షింపబడినారు. శాసనరీత్యా యావజ్జీవ శిక్ష అనగా పద్నాలుగు సంవత్సరములే. చాలామంది ఖైదీలు ఆ కాలము ఖైదు అనుభవించి ఉన్నారు. కాని విడుదలకావడలేదు. రాజప్రతినిధితో ఆజాద్ జరిపిన ఉత్తర ప్రత్యుత్తరముల ఫలితంగా ఇందులో కొందరు విడుదల కావచ్చును.

కాంగ్రెస్‌పై గల ఆంక్షలు తొలగినవెంటనే, విడుదలకాని రాజకీయ ఖైదీల విషయమై పూర్తి వివరములను సేకరించవలసిందని ఆజాద్ కృపాలానీకి తంతిఇచ్చిఉన్నాడు. కృపాలానీ వివిధరాష్ట్ర కాంగ్రెస్ సంఘములను ఇందుకు సంబంధించిన వివరములను తెలుపవలసినదిగా కోరినాడు.

పూర్తి వివరములు లభించినపిమ్మట ఆజాద్ నిర్బంధితుల విషయమై అధికారులతో వ్యవహారము జరుపవచ్చును.

2 వ పేజీ చూడుడు

టాంజియర్ నుంచి స్పెయిన్ దళాల మార్పు

మాడ్రిడ్, సెప్టెంబర్ 8: టాంజియర్‌లోని స్పానిష్‌సేనలు యావత్తు నిష్క్రమించినవి. రాజ్య చతుష్టయ నిర్ణయానికి పూర్వమే అచటి స్పానిష్‌కమీషనరు ఉపసంహార కార్యక్రమమును ప్రారంభించినాడు. ఇక ఆక్కడ మొరాక్కో బెటాలియన్‌లు రెండు మాత్రమే ఉన్నాయి.

ఆం. రా. కాం. కమిటీ

కార్యవర్గ సమావేశ కార్యక్రమం

తెనాలి, సెప్టెంబరు 7: ఆం. రా. కాం. సంఘ అధ్యక్షుడైన శ్రీ టి. ప్రకాశం పంతులుగారి ప్రకటనను విడుదలచేసిరి:

ఈ క్రింది విషయములగూర్చి ఆలోచించడానికై ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గము 17 వ తారీఖున మధ్యాహ్నం రెండుగంటలకు మహాజనసభ హాలులో సమావేశమగును.

(i) ఇప్పటి పరిస్థితులలో సభ్యులు కొన్ని విషయాలలో ఎల్లా ప్రవర్తించాలి అనే ప్రశ్న.

(ii) మరణంవలన, కాని, అన్యథా కాని ఏ. ఐ. సి. సి. లో ఏర్పడిన ఖాళీలు ఎల్లానింపాలి?

(iii) కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గముయొక్క పూనా తీర్మానాలు పురస్కరించుకొని బొంబాయిలో జరుగనున్న ఏ. ఐ. సి. సి. కి కొన్ని సిఫార్సులు చేయవలెను."

సిక్కులు కాంగ్రెస్‌తో కలిసేసూచన

అకాలీదళాధ్యక్షతకుకాంగ్రెస్‌అనుకూలునిఎన్నిక

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

లాహోర్, సెప్టెంబర్ 9: శిరోమణి అకాలీదళాధ్యక్షుడుగా సర్దార్ లాభ్ సింగ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంటే కాంగ్రెస్‌కూ అకాలీలకూగల సంబంధ బాంధవ్యాలు తప్పక పెంపొందుతాయన్నమాట. సర్దార్ లాభ్‌సింగ్ అకాలీలలోని కాంగ్రెస్ అనుకూలురకు నాయకుడు. రాష్ట్రీయకాంగ్రెస్ కమిటీ కార్యవర్గసభ్యుడుకూడా.

అకాలీల నాయకుడు మాస్టర్ తారా సింగే లాభ్‌సింగ్‌ను అధ్యక్షుపదవికి సూచించడం మరో విశేషం.

కాంగ్రెసూ, అకాలీలూ ఒక ఒప్పందలకువచ్చి, జరుగనున్న ఎన్నికలలో కలిసిమెలిసి పనిచేయవచ్చునని ఆశిస్తున్నారు.

విశేషక, వర్గవాదాలను ఓడగొట్టేందుకుగాను సిక్కునాయకులందరూ కాంగ్రెస్‌లోచేరి, ఐకమత్యంతో పనిచేయాలని దివాన్ చమన్‌లాల్ ఒక విజ్ఞప్తి చేశాడు.

'కాంగ్రెస్ సిక్కుస్థానాలకు సిక్కులనే నిలబెట్టి సిక్కులకు ప్రాతినిధ్యహక్కు లేకుండా చేస్తోందని కొందరు అంటున్నారు. ఈవాదంప్రకారంమాత్రమే ప్రత్యేకనియోజక వర్గస్థానాలలో ఎక్కడా కాంగ్రెస్ పోటీచేసే వీలేఉండదు. నిజానికి, ప్రత్యేకనియోజకవర్గాల పద్ధతివల్ల వెలలేని స్వార్థపరత్వ పక్షాలను ఏకం చేయకలిగింది కాంగ్రెస్ ఒక్కటే. కాంగ్రెస్ అన్ని స్థానాలకూ పోటీ చేయడం నిశ్చయం. కనుక సిక్కునాయకులందరూ కాంగ్రెస్‌లోచేరి ఐకమత్యంతో పనిచేయాలి.' అని ఆయన విజ్ఞప్తిచేశాడు.

భా. ర. చట్టం ఇప్పట్లో రద్దు అయే సూచన లేదు

భారతరక్షణ చట్టాన్ని ఇప్పట్లో రద్దు చేయాలన్న ఆలోచనలేదని వైస్రాయ్ ఆంతరంగిక కార్యదర్శి, సర్దార్ శాంత్ సింగ్ సమాధానం వ్రాస్తూ తెలియచేశాడు.

వైస్రాయ్ ఆంతరంగిక కార్యదర్శి వ్రాసిన జాబులో ఇంకా ఈ దిగువ అంశాలు ఉన్నాయి. 'భా. ర. చట్టాన్ని రద్దుచేస్తే చాలా అసౌకర్యాలు కలుగుతాయి. చాలాకాలంవరకూ ప్రపంచ మంతటాకూడా మామూలుపరిస్థితులు ఏర్పడవంటేనూ, వెంటనే ఆర్థిక కంట్రోలులను సడలించడం పనిచేయదనేనూ ఎవరూ అంగీకరించడంలేదు.

'రక్షణచట్టం ఎన్నికలకు అంతరాయం కాదని వైస్రాయ్ ఉద్దేశం. ఎన్నికలు ఎప్పుడు జరపాలన్నది ఆయారాష్ట్రాల పరిస్థితులను బట్టి నిర్ణయిస్తారు. అన్ని రాష్ట్రాలలోనూ ఒకేసారి ఎన్నికలు జరపడం అసాధ్యం. కొన్ని రాష్ట్రాలలో భారతశాసనసభకు ఎన్నికలు జరిగిన తర్వాతా, మరికొన్నిటిలో అంతకుముందూ జరగవచ్చు.'

'నేను మామూలు రైతును'

గాంధిజీ ప్రవచనం

("ఆంధ్రపత్రిక" ప్రత్యేక విలేఖరి)

పూనా, సెప్టెంబర్ 9: మహాత్మా గాంధి మొన్నను థండార్కర్ ప్రాచ్య పరిశోధనాలయం సందర్శించాడు. చూడవచ్చినవారు సంతకాలు పెట్టే పుస్తకంలో సంతకం పెడుతూ తాను 'రైతు'నని వ్రాశాడు.

ముందు, గాంధిజీ పరిశోధనాలయంలోని వివిధ భాగాలను వీక్షించాడు. అక్కడ ఉన్న మహాభారతం తాలూకు సంస్కృత మూలప్రతులను శ్రద్ధగా పరిశీలించాడు.

తర్వాత, పరిశోధనాలయాధ్యక్షుడు బౌండ్ రాజా గాంధిజీని ఆ పుస్తకంలో సంతకం పెట్టవలసిందని కోరాడు. గాంధిజీ మందహాసంచేస్తూ, హరిజననిధికి డబ్బు పుచ్చుకోకుండా ఎక్కడా ఇంతవరకూ సంతకం చేయలేదన్నాడు. వెంటనే బౌండ్‌రాజా జేబులో చెయ్యిపెట్టి, చేతికొచ్చినన్ని కరెన్సీనోట్లను తీసి గాంధిజీ చేతిలో పెట్టాడు.

ఆమీదట గాంధిజీ ఆ పుస్తకంలో సంతకం చేశాడు. పరిశోధనాలయం కార్యదర్శి పుస్తకంలో యెక్కడ ఏమి వ్రాయాలో సూచనలుకూడా గాంధిజీ స్వదస్తూరీలో వ్రాస్తూ వచ్చాడు. పేరు అన్నచోట 'మో. క. గాంధి' అని హిందూస్థానీలో వ్రాశాడు. వూరు అన్నచోట ఏమి వ్రాయాలో గాంధిజీకి తోచలేదు. బౌండ్‌రాజా 'మహాత్మా' అని వ్రాయమని సూచించాడు.

గాంధిజీ మందహాసంచేస్తూ తల ఆడించి 'అబ్బే అదికాదు, రైతు' అని, అదే వ్రాశాడు. రిమార్కులు అన్నచోట చాలా సంతోషం కలిగింది అని వ్రాశాడు.

గాంధిజీతో సర్దార్ పటేల్, రాజకుమారి అమృతకౌర్‌కూడా పరిశోధనాలయానికి వెళ్లారు. బౌండ్‌రాజా అందరికీ స్వాగతం చెప్పాడు. కారులోనుంచి దిగడంతోడనే గాంధిజీ బౌండ్‌రాజాను ప్రేమతో ఆలింగనం చేసుకున్నాడు. బౌండ్‌రాజాయే గాంధిజీని వెంటబెట్టుకొని పరిశోధనాలయం అంతా తిప్పిచూపించాడు. గాంధిజీ మహాభారతం మూలప్రతులను చూస్తుండగా చాలాసేపు నిలుచుని ఉంటే శ్రమ కలుగుతుందనే ఉద్దేశంతో పరిశోధనాలయం కార్యదర్శి ఒక కుర్చీ చూపించి అందులో కూర్చోమని కోరాడు. 'ఇంతమంది విద్యావేత్తలూ, పొడుగుగా నిలుచుని ఉండగా నాబోటివాడు కూర్చోవడమా' అని గాంధిజీ వినయంగా నిరాకరించాడు.

ఆటంబాంబు శక్తి: మరికొన్ని విశేషాలు

అమెరికా శాస్త్రజ్ఞుని వివరణ

వాషింగ్టన్, సెప్టెంబర్ 8: ఆటంబాంబు శక్తినిగురించి తెలిపేవివరాలు మరికొన్ని ఇప్పుడు వెల్లడైనాయి. నాగసాకి మీద ఈబాంబును వేసినప్పుడు కలిగిన ఫలితాలను స్వయంగా చూసిన వ్యక్తి ఈ వివరాలు వెల్లడించాడు. అతడి పేరు విలియం లారెన్స్. శాస్త్రవిషయాలు వ్రాస్తూంటాడు. ఆదాటి సందర్భంలో ఇతడు ఒక విమానంలోనుంచి అంతా చూశాడట.

ఆటంబాంబు చూడడానికి చాలా అందంగా ఉంటుంది. అనుకూల పరిస్థితులలో దానికి 40 వేల టన్నుల ట్రినిట్రోశక్తి ఉంటుంది. వస్తుతో ఆటమ్‌కు సంబంధించిన పదార్థం ప్రమాదకరమైనది కాదు. బాంబును తయారుచేయడంలో పడిన పాళ్లవల్లనే దానికాశక్తి వస్తుంది. మిగతా పాళ్లతో పోలిస్తే ఆటంబాంబు చాలా స్వల్పం. వీటన్నిటినీకూర్చి బాంబు తయారుచేయడం 2 రోజులు పడుతుంది.

నాగాసాకేమీద ఆటంబాంబు వేసినప్పుడు ప్రేలుడుశక్తిని కొలిచే ప్రత్యేక యంత్రం ఒక విమానంలోనూ, అతివేగాన పిలుచుతీసే కెమేరాలు ఒక విమానంలోనూ ఉన్నాయట.

బాంబును వేసింది పట్టపగలయినప్పటికీ ఆకాశం అంతటా ఆకుపచ్చరంగు అలుముకుపోయింది. చుట్టూఉన్న గాలి ఐదు తరంగాలుగావచ్చి విమానాన్ని గజగజలాడించేసింది.

తర్వాత భూమిమీదనుంచి ఆకాశం నిండికి వివిధ రంగులలో పొగలు విపరీతంగా వ్యాపించాయి. పొగలు పైకివస్తున్నప్పుడు ఏవో స్తంభాలూ, మేలాలూ వచ్చినట్లు కనపడింది. అవి చాలాసేపు ఆ ఆకారంలోనే ఉండిపోయాయి.

మహాత్ముని నియోగానుసారం భూలాభాయిగారి తీర్పు

జోషీ సూచనప్రకారం నిష్పాక్షిక నిర్ణయం

వర్కింగ్ కమిటీలో పునఃపరిశీలన: రానున్న ఏ.ఐ.సి.సి.లో సమగ్రచర్చ

(యునైటెడ్ ప్రెస్)

బొంబాయి, సెప్టెం. 8: మహాత్మాగాంధి కారాగారంనుంచి విడుదలైన తర్వాత, భారతదేశ కమ్యూనిస్టు పార్టీ కార్యకలాపాలను గురించీ అత్యాచారాలను గురించీ ఆయనకు అనేక ఆరోపణలు, ఫిర్యాదులు అందినవి. వాటన్నిటినీ జాగ్రత్తగా సమగ్రంగా పరిశీలించవలసిందని మహాత్ముడు భూలాభాయి దేశాయిగారిని నియోగించారు. ఆగస్టు తీర్మానం విషయంలో కమ్యూనిస్టు పార్టీ పైఖరి ఏమిటో తేల్చవలసిందన్నది వీటిలో ముఖ్యమైనది.

వివిధ ఆరోపణలను, అంశాలను దేశాయిగారు జాగ్రత్తగా పరిశీలించి, ఒక నిర్ణయానికి వచ్చారనీ, ఈ నిర్ణయం కమ్యూనిస్టు పక్షానికి ప్రతికూలంగా వున్నదనీ యునైటెడ్ ప్రెస్ రాజకీయ విలేఖరి తెలియజేస్తున్నాడు.

తాను పరిశీలించిన కాగితాలనుబట్టి కమ్యూనిస్టులు ఆగస్టు తీర్మానానికి ప్రతికూలంగా ప్రవర్తించినట్లు నిస్సందేహంగా ఋజువైనట్లు భూలాభాయి దేశాయిగారు తమ తీర్పులో చెప్పారట.

కమ్యూనిస్టుపార్టీ కార్యాలయం లో విచారించగా, ఏవిధమైన సమాధానమూ రాలేదు గాని, భూలాభాయి దేశాయిగారు ఇచ్చిన తీర్పు మహాత్ముడు కమ్యూనిస్టు పార్టీకి అందజేశాడనే తెలుస్తున్నది.

భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడైన జోషీగారికీ, మహాత్మునికీ మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు ఇటీవల ప్రకటితమైనవి. కమ్యూనిస్టుపార్టీపై వివిధ రాష్ట్రాలనుంచీ వచ్చిన ఆరోపణలను మహాత్ముడు పి. సి. జోషీగారికి తెలియజేసి, వాటి విషయమై ఆయన అభిప్రాయాన్ని కోరాడు.

కమ్యూనిస్టుల ప్రతికూల చర్యలను గురించి వచ్చిన ఉత్తరాలన్నిటినీ మహాత్ముడు నిష్పాక్షిక విచారణ సంఘం ఎదుటపెట్టి పరిశీలించేటట్లు చేయడం మంచిదని జోషీగారు సూచించారు. భూలాభాయిదేశాయి, రాజగోపాలాచారి, సరోజినీనాయుడు మొదలైన వారి పేర్లను సైతం జోషీగారు సూచించారు. మహాత్ముడు ఆ సూచనను అనుసరించే, ఉత్తరాల ఫైళ్లను భూలాభాయి దేశాయిగారికి ఇచ్చి పరిశీలించవలసిందని కోరాడు.

(2 వ పేజీ చూడుడు)

భారతదేశం యెడల బ్రిటిష్‌విధానంమారదు

కొత్త ప్రభుత్వంవల్ల పని చురుకుగ జరగవచ్చు

లండన్, సెప్టెంబరు 9: కార్మిక ప్రభుత్వం లార్డ్ వేవెల్‌ను లండన్ పిలిపించడం, భారతదేశం విషయంలో వెంటనే చూపించ తలిచిన ఆసక్తికి సాక్ష్యంగాఉందని కార్మికపక్షంతో వారు చాలామంది అభిప్రాయ పడుతున్నారు. అని రాయిటర్ విలేఖరి వ్రాశాడు.

ఐతే, కొత్తప్రభుత్వం భారత సమస్య త్వరలో పరిష్కారం కావాలని వాంఛించినా, తరతరాలుగా అవలంబింపబడుతూవచ్చిన విధానాన్ని విడిచి వెడుతుందనుకోవడం అవివేకం. తనకు ముందు పనిచేసిన వారికంటే చురుకుగా పనిచేయ నచ్చునుగాని విధానం వెనకటి మాదిరిగానే ఉండేటట్లు కనపడుతోంది.

వేరుశనగపిట్టు

మదరాసు, సెప్టెంబరు 9: వేరుశనగ పిట్టును వర్తకులు విశాఖపట్నం జిల్లానుండి దక్షిణజిల్లాలకు దిగుమతి చేసుకోవచ్చును. దిగుమతి చేయదలచినవారు వ్యవసాయశాఖ డైరెక్టరుకి అనుమతులకై దరఖాస్తు పెట్టుకోవాలి. తంజావూరు, వ. ఆర్కాటు, మధుర, టిన్నెవెల్లి, రామ్నాడుజిల్లాలలో యిది చాలఅవసరంగాఉంది. విశాఖపట్నం రేవునుండి సముద్రమార్గం తెరువబడింది.

కఠినపరీక్షనుండి కాంగ్రెస్ జయప్రదంగా బయటపడింది

భారతప్రజలఉత్సాహము అణచివేయబడలేదు

కాంగ్రెస్ మహాసభాధ్యక్షుడు మౌలానా అజాద్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8: కాంగ్రెస్ మహాసభాధ్యక్షులు మౌలానా అజదుగారు నేటిసాయంకాలము 300 మంది కాంగ్రెస్ ప్రచారకులు సమావేశమైయున్న సభలో సమన్వయించుచు గతమూడు సంవత్సరముల సంఘటనలను సింహావలోకనము గావించిరి. 1942 సం॥ములో కాంగ్రెసు కఠిన మనుపరీక్షకులోను గావింపబడెనని, ఆపరీక్షనుండి కాంగ్రెసువారు జయప్రదముగా బయటబడిరని చెప్పుటకు తాను గర్వించుచుంటినని మౌలానా అజదుగారనిరి. 'కాంగ్రెసును అణచివేయ ప్రభుత్వము జారు ప్రయత్నించిరి. ఈ ఉద్దేశ్యముతో వారు బాధ్యతగల నాయకులను, ప్రచారకులను అందరిని అరెస్టుచేసిరి కాని ప్రజలు సహనశీలత సంగీకరించి అన్నిపరీక్షలను, కష్టములను యెదుర్కొనిరి. అనేక ప్రజలకు మితిలేని నష్టకష్టములు వాటిల్లినవి, అనేకగృహములు, కుటుంబములు నాశమైనను వారు విరికిపారలేదు. వారి స్థైర్యోత్సాహములు అణగారలేదు. వారిహృదయములలో రగులుకొన్న అగ్నిజ్వాల స్వాతంత్ర్యము సిద్ధించువరకు ఆర్పివేయ బడజాలనిదిగా నుండెను.' అని మౌలానా అజదుగారనిరి.

అజద్-రాజప్రతినిధి లేఖలు

'రాజకీయఖైదీల విడుదలగూర్చియు, వివిధ కాంగ్రెస్‌కమిటీలపై ఆంక్షలను రద్దుజేయుటనుగూర్చియు నాకును రాజప్రతినిధికిని మధ్యనడిచిన లేఖలనన్నిటిని రాబోవు కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ యెదుట నుంచెదను. చాల కాంగ్రెస్ సంఘములు సక్రమమైనవిగా చేయబడినందుకును చాలమంది రాజకీయఖైదీలు విడుదలయైనందుకును నేను సంతసించుచున్నాను. ఐనప్పటికి నాప్రయత్నముల ఫలితములు నాకు సంపూర్ణముగా సంతృప్తి కలిగించలేదు. 1942 సం॥మునకు పూర్వము అరెస్టుకాబడినవారితో సహా యింకా చాలమంది రాజకీయఖైదీలు చెరసాలలలో మ్రగ్గుచున్నారు. వారిని విడుదల చేయుపరకు కాంగ్రెసువారు నిద్రపోరు' అని అజద్ గారనిరి.

కమ్యూనిస్టులవిషయమై ప్రస్తావించుచు రాబోవు వర్కింగ్ కమిటీ సభ యెదుట తమ వాదమును వివరించి నెప్పుడును కమ్యూనిస్టులకు సంపూర్ణసహకారము సంగడబడునని యు, అటు తరువాత వారి విషయమై కమిటీవారు నిర్ణయము గావించెదరనియు కాంగ్రెస్ అధ్యక్షులు చెప్పిరి.

కాంగ్రెస్ కమిటీలు సక్రమమైన సంస్థలుగా చేయబడుటచే వానిని కాంగ్రెస్‌వాదులు పునరుద్ధరింపవలెనని, కాంగ్రెస్ పునర్నిర్మాణము కాంగ్రెసు వాదుల ప్రథమ కర్తవ్యమై యుండవలెనని మౌలానా సాహెబుగారు ప్రచారకుల నుద్బోధించిరి. (ఆ. ప్రె.)

టాంబాంబు శక్తి: మరికొన్ని విశేషాలు

అమెరికా శాస్త్రజ్ఞుని వివరణ

వాషింగ్టన్, సెప్టెంబర్ 8: ఆటంబాంబు శక్తినిగురించి తెలిపేవివరాలు మరికొన్ని ఇప్పుడు వెల్లడైనాయి. నాగసాకి మీద ఈబాంబును వేసినప్పుడు కలిగిన ఫలితాలను స్వయంగా చూసిన వ్యక్తి ఈ వివరాలు వెల్లడించాడు. అతడి పేరు విలియం లారెన్స్. శాస్త్రవిషయాలు వ్రాస్తూంటాడు. ఆదాటి సందర్భంలో ఇతడు ఒక విమానంలోనుంచి అంతా చూశాడట.

ఆటంబాంబు చూడడానికి చాలా అందంగా ఉంటుంది. అనుకూల పరిస్థితులలో దానికి 40 వేల టన్నుల ట్రినిట్రోశక్తి ఉంటుంది. వస్తుతో ఆటమ్‌కు సంబంధించిన పదార్థం ప్రమాదకరమైనది కాదు. బాంబును తయారుచేయడంలో పడిన పాళ్లవల్లనే దానికాశక్తి వస్తుంది. మిగతా పాళ్లతో పోలిస్తే ఆటంబాంబు చాలా స్వల్పం. వీటన్నిటినీకూర్చి బాంబు తయారుచేయడం 2 రోజులు పడుతుంది.

నాగాసాకేమీద ఆటంబాంబు వేసినప్పుడు ప్రేలుడుశక్తిని కొలిచే ప్రత్యేక

వేవెల్ మంతనాల సమాప్తి

పరిష్కారమార్గం లభ్యమైనట్లేనా?

లండన్‌వర్గాల రకరకాల అభిప్రాయాలు

(యునైటెడ్ ప్రెస్)

లండన్, సెప్టెంబరు 8: లార్డ్ వేవెల్ సమాలోచనలు సమాప్తం కాబోతున్నవనే వార్తను "టైమ్స్" పత్రిక లో చూసి ఇక్కడ రాజకీయ వర్గాలవారు కొంత ఆశ్చర్యపడ్డారు. వేవెల్‌వచ్చినపని కాయాపంగా అనే విషయాన్నిగురించి పరిపరి విధాలగా ఆలోచనలు పోతున్నవి. యునైటెడ్ ప్రెస్ రాజకీయ విలేఖరి ఇలావ్రాస్తున్నాడు: "లార్డ్ వేవెల్ ఇంత త్వరలో భారతదేశానికి తిరిగి పోతున్నంతమాత్రాన ఆయన సంభాషణలు ఫలించలేదని అనుకోడానికి వీల్లేదు. అమెరికా, వేవెలులకంటే పెథిక్‌లారెన్స్, వేవెలుల మధ్యనే ఏకాభిప్రాయం కుదరడానికి ఎక్కువ అవకాశం వున్నది. బ్రిటిషుమంత్రుల ఇండియాకమిటీ మూడు ముఖ్యాంశాలను చర్చిస్తున్నట్లు కనిపిస్తుంది: (1) భారతదేశంలోని ప్రముఖ రాజకీయ సమస్యలన్నీ చాలాపరకు కలసివచ్చే పక్షాన తాత్కాలిక కేంద్రప్రభుత్వ స్థాపన విషయంలో వేవెల్‌కు యథేచ్ఛా నిర్ణయాధికారం ఇవ్వడమా మానడమా? (2) ప్రస్తుతం 93 వ సెక్షనుకింద గవర్నర్ల పరిపాలన సాగుతున్న రాష్ట్రాలలో, వేవెల్ న్యూఢిల్లీకి తిరిగి వెళ్లినతర్వాత కాంగ్రెసు మంత్రివర్గాలు స్థాపించవలసిందని కోరడమా? మానడమా?

శాసనసభల యన్నికలు పూర్తి అయేలోపుగా కాంగ్రెస్ మంత్రివర్గాల స్థాపన గవర్నర్లకు అంతగా మనస్కరించడం లేదని తెలుస్తున్నది. కాని ఇందులో ఒక రహస్యంవున్నది. కాంగ్రెసువారు తమకై తాము మంత్రివర్గ స్థాపనను అర్థించి, తిరస్కరింపబడడానికి ఇష్టపడరు. అందువల్ల వైస్రాయి కాంగ్రెసువారిని ఆహ్వానించడమే ఉత్తమ మార్గంకాగలదు.

(3) సర్ స్టాఫర్డ్‌క్రిప్స్ ప్రతిపాదనల ప్రకారం డిక్టేటర్ల ఉపయుక్త విధానాన్ని అన్వేషించడం; ప్రజాపరిషత్తును ఏర్పరచడం. ఈ విషయంలో లార్డు వేవెల్‌కు స్పష్టమైన అభిప్రాయాలు ఏవో వున్నట్లే తెలుస్తున్నది. క్రిస్న ప్రజానీకంలో సంస్థానాధీశులకు ప్రాతినిధ్యం వున్నదిగాని సంస్థానాల ప్రజలకు లేదు. యుద్ధం సమాప్తమైంది కాబట్టి, ఈవిషయంలో ప్రజాస్వామిక భావాలు ప్రవేశపెట్టడానికి వీలున్నది. లార్డు వేవెల్‌కు ఏదో పరిష్కారమార్గం లభ్యమైందనే భావించవచ్చు. సంస్థానాధీశులతోపాటు సంస్థాన ప్రజలకూడా ప్రజాపరిషత్తులో ప్రాతినిధ్యం వుండవచ్చు. ఒక్కవైపూరు, బరోడా సంస్థానాలలో తప్ప మిగతా సంస్థానాలు ప్రజాస్వామ్య విధానాన్ని అనుసరించకపోయినందున ఈసమస్య మరి జటిలంగా పరిణమిస్తున్నది.

ఏవి ఎలాగైనప్పటికీ, ఈసమస్యలన్నిటి విషయంలోనూ తొలి ఉత్తర్వులు పొందినవైస్రాయి తిరిగి వెళ్లబోతున్నాడు. ఏతేదీ బయలుదేరేదీ స్పష్టంగా తెలియడంలేదు. వచ్చేవారం మధ్యలో బయలుదేరవచ్చు.

ప్రకటన

సోమవారం 10 వ తేదీ వినాయకచవితి మా కార్యాలయమునకు సెలవు... కనుక 11 వ తేదీ ఆంధ్రపత్రిక వెలువడదు.

మే నే జ రు.

మాతృభాషలో విద్యాబోధ

రాజగోపాలాచారిగారి వింత సూచన

మదరాసు, సెప్టెంబరు 9: "మాతృభాషలో విద్య నేర్పడం చాల అవసరం. భాషాప్రతిబంధకాలు తొలగుటకై అత్యధికసంఖ్య బాలురుగల పాఠశాలలందు, భాషలను బట్టి వేరు వేరు సెక్షనులుగా విభజించి, వారి వారి గృహభాషలలో వారికి విద్య నేర్పవచ్చును. వివిధభాషలు వాడుకయందున్న ప్రాంతాలలో ఒక భాషవారు అధికసంఖ్యగా నున్నచో తక్కిన సంఖ్యవారు అధికసంఖ్యగలవారి భాషను, అది తమ మాతృభాష కాకపోయినా అర్థం చేసుకోగలరు. కావున అధికసంఖ్యగల వారి మాతృభాషలోనే విద్య నేర్పాలిగాని, ఇంగ్లీషులో కూడదు." అని సి. రాజగోపాలాచారిగారు నిన్న సాయంకాలం హిందూహైస్కూలుఉపాధ్యాయుల సభలో అరవమున ఉపన్యసించుచు తెలిపిరి.

అందరు విద్యార్థులు కాలేజీలలో చేరాలనే దృష్టితోనే పాఠశాలలందు చేరుదురు. హైస్కూళ్లలో కాలేజీలలో ఇంగ్లీషుద్వారా విద్య నేర్చుచున్నారు గనుక, చిన్న తరగతులలో గూడ ఇంగ్లీషు ద్వారానే విద్య నేర్చుకుంటామని కొందరు విద్యార్థులు తలిదండ్రులు కోరవచ్చు. కనుక కాలేజీలలో గూడ మాతృభాషలోనే బోధించాలి. ఆంధ్రవిశ్వవిద్యాలయము ఆంధ్రంలో, అన్నామలై విశ్వవిద్యాలయం అరవంలో బోధించుట మంచిది. మాతృభాషలో బోధించినపుడే బాగుగ అర్థమగును. విద్యార్థులకు పరీక్షలు ప్యాసవడమే ప్రధానలక్ష్యంగా నుండరాదు. వారి పరిశీలనాశక్తి, జ్ఞానసముపార్జనశక్తి వృద్ధి చేసి, విద్యనేర్పుటే ప్రధానంగా బోధ చేయాలి. తమ అభిప్రాయాలను వారు సులభంగా బయటకు చెప్పకల్గియుండాలి కాని పుస్తకాలలోని కంఠతః ఒప్పగించుట వచ్చినంత మాత్రాన చాలదు. అని రాజాజీ భావించెను.

ఉపాధ్యాయుల జీతాలు యితర వృత్తులన్నింటికన్న తక్కువనియు, ఆస్థితి దేశంలో యితర పరిస్థితులన్నీ మారితేగాని మారదనియు దెలిపిరి.

హోటల్సుసమ్మె ముగింపు

మదరాసు, సెప్టెంబరు 9: మదరాసులోని హోటల్సు సమ్మె నిన్నటితో ముగిసి, నేడు హోటల్సు తెరువబడినవి. లేబరు కమిషనరు నిన్న ఉభయపార్టీలకు రాజీ కుదిర్చిరి.

హోటలు పనివారి సంఘ అధ్యక్షులగు కె. ఎస్. షెట్టిగారు యిట్లు ప్రకటించుచున్నారు:—హోటలు పనివారికి, యజమానులకు వారాని కోరోజు సెలవు విషయమున నిన్న లేబరు కమిషనరుఎటుపరిష్కారము కుదిర్చెను. ఈ రాష్ట్రంలో, గూడ వారాని కోరోజు సెలవుచట్టము అమలుజరుపుటకు యజమాను లంగీకరించినందుకు మా సంఘంవారు సంతసించిరి. నిన్న సెలవుతీసుకున్న పనివారిందరిని ఎట్టి శిక్షలేకుండా నేడు పనిలో చేర్చుకొనుటకు యజమాను లంగీకరించిరి. వారాని కోరోజు సెలవుచట్టం గావించుటగూర్చి లేబరు కమిషనరు శిఫార్సులపై ప్రభుత్వం వారు ఉత్తరువులు గావించువరకు పని వారు తిరిగి తమంతతాము సెలవు తీసుకోకుండుటకు అంగీకరించిరి.

దత్తమండలాలలో నిర్బంధ విద్య

దత్తమండలాలు చిత్తూరుజిల్లాయందు నిర్బంధ ప్రాథమిక విద్య అమలుజరిపే తావులందు విద్యాశాలలు పెంచుటకును, యితర విషయములందు ప్రభుత్వసహాయమును కోరుటకై అన్వయిజరు సర్ టి. ఆస్టిను గారిని 8 వ తేదీన రాయబార వర్గమువారు దర్శించిరి. పెంపరులు కోరు సదుపాయ క్రొత్త పెట్టులు బోర్డు పాఠశాలలందు వేసికొనుటకును, నిర్బంధంగా విద్య నేర్పే విషయంలో బాల బాలికలను జరపెట్టి, కండక్టరీసులను నియమించే విషయమునందు గ్రామోద్యోగులను సహాయం చేయ కోరుటకును, అక్టోబరు 1 తేదీనుండి నిర్బంధం ప్రారంభించుటకును, అన్వయిజరు అంగీకరించినట్లు తెలియుచున్నది.

వి. రఘునాథరెడ్డి, వి. పి. కేశవరెడ్డి, డా॥ నాగన్నగౌడ, వి. రాఘవరెడ్డి, పి. లక్ష్మయ్యగార్లు రాయబారమునందుండిరి. విద్యాశాఖ సెక్రటరు జేగారుకూడనుండిరి.

ముస్లిము స్త్రీలకు ప్రత్యేకంగా కొక కాలేజీ స్థాపించి, డిప్టీడైరక్టరుగ ఒక మహమ్మదీయుని నియమించుమని కోరుచు, బషీరు అహమ్మదుగారు మరికొందరు విద్యాశాఖ సెక్రటరువద్ద రాయబారం జరిపిరి.



గత ఆదివారం లాహోర్‌లో శ్రీ వి.వి. గిరిగారికి సైన్యకార్మికుల స్వాగతం.

బాల్కన్స్ విషయంలో విభేదాలు

విదేశాంగమంత్రుల సమావేశంలో రుమేనియా విషయమై చర్చ

రాజకీయ బాధితులకు నిధి

తెన్నేటి విశ్వనాథంగారి విజ్ఞాపన

విశాఖజిల్లా రాజకీయ బాధితుల సహాయార్థము జిల్లా అంతటను సెప్టెంబరు 16 ఉదయం 7 గంటలనుంచి సాయంత్రం 7 గంటలవరకు నిధి ప్రోగుచేయవలెనని శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ఇలా విజ్ఞాపన చేస్తున్నారు:

జిల్లాకాంగ్రెసుసంఘంవారు విద్యార్థి కాంగ్రెసువారితో కలిసి ఆనాడు ఈ నిధి సేకరణ దినముగా పాటించ నిశ్చయించారు. పట్నాల్లోను, పల్లెల్లోను ఒకే రోజున వసూళ్లుజరగడానికిగాను ఏర్పాట్లు సమగ్రంగా జరుగుతున్నవి. ఇంటికి రూపాయిమించి సాధారణంగా వసూలు చేయరు. వసూళ్లుకాగానే మొత్తములు తెల్పి పత్రికలలో ప్రచురించడమగును. నిధి వినియోగానికి జిల్లాకాంగ్రెసు కార్యసంఘం వారు విధులు ఏర్పరుస్తారు.

స్వాగతము

పాలకొల్లు, సెప్టెంబరు 7: శ్రీ అల్లూరి సత్యనారాయణగారు దాదాపు 5 సంవత్సరములు కారాగారమున గడిపి రాజమండ్రినుంచి విడుదలై నిన్న సాయంత్రం ఇక్కడికి వచ్చినప్పుడు రయిల్వేస్టేషన్ వద్ద ఘనమైన స్వాగత సత్కారంచేసి ఊరంతా ఊరేగించి జండాచౌకులో బహిరంగ సభ చేయడమైనది. సభలో సత్యనారాయణగారు సన్మానమందుకొని తమ జైలు అనుభవాలను విశదీకరించారు.

ఆంధ్ర కేసరి సంచారము

చేబోలు, సెప్టెంబరు 7: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షుడు టంగుటూరు ప్రకాశంగారు గుంటూరుజిల్లా సంచార క్రమంలో జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు మంతెన వేంకటరాజు ప్రభృతులతో ఇక్కడికి యీ సాయంత్రం 5-30 కు వచ్చినపుడు గ్రామ కాంగ్రెసు సంఘం వారు స్వాగత సత్కారం చేశారు. శుద్ధఖద్దరు ఉత్పత్తిదార్ల సంఘ మువారు స్వాగతపత్రముతో రు 516 లు కానుక యిచ్చారు. వర్తక సంఘంవారు మాట పదార్థు చదివించారు. పంతులుగారు ఉదయం 10 గంటలకు రావలసినది వర్షాధిక్యత వలన సాయంత్రమైనది. ఎన్నికలలో, కాంగ్రెసును బలపరచుమని ప్రకాశంగారు బోధించారు.

కాంగ్రెస్ పదవులు స్వీకరించాలి

అలహాబాద్, సెప్టెంబరు 8: 'ఎన్నికలు జరగడానికముందే కాంగ్రెసువారు పదవులు స్వీకరించాలి. ప్రభుత్వంవారు కోరేదాకా వారు ఆగకూడదు. వచ్చేఎన్నికలలో దిగ్విజయాలు సంపాదించాలంటే ఇది అవసరం' అని ఆంధ్రమహాసభ అధ్యక్షులు సర్ విజయరాగారు ఒకప్రకటన చేశారు.

కాంగ్రెసువారు ముందుగానే పదవులు కలించకపోతే జాతీయ ముస్లిములకు తమ ప్రతిష్టను పునఃస్థాపించుకొనే అవకాశం లేకుండును. మిగతా ముస్లిములు దీపంఉండగానే ఇల్లు చక్కపెట్టుకోవన్న ధోరణిని కనుపిస్తారు. అప్పుడు కాంగ్రెసు ముస్లిం స్థానాలను గెలుచుకోవడం కష్టం. సర్వసమానంగా కాంగ్రెసు హిందూముస్లిం మాత్రమేఅని జనాబాధన్నా అన్నమాటే నిజమనిపించేపరిస్థితి ఏర్పడుతుంది. అనికూడా సర్ విజయ ప్రకటించినాడు.

కనీసం, యునైటెడ్ ప్రావిన్సెస్‌లో అయినా ఇది ఆచరణీయమనీ, పండిత గంతతరు అనుచరులలో చాలా మంది ఉన్నారని నమ్మకానికి వచ్చిన్నదని ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు కమిటీని సమావేశ పరిస్థితి చేసినది చాలా మేలు కలుగుతుందని; సర్ విజయరా ప్రకటించారు.

వివిధ ప్రతినిధులతో అనధికార సంఘం

వేవెల్ స్థాపిస్తాడా?

లండన్, సెప్టెంబరు 8: అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి ఫలీదారు హాలా ఇలా వ్రాస్తున్నాడు.

ఇండియా కార్యాలయ నిపుణులతోనూ, బ్రిటిష్ మంత్రులతోనూ భారత వ్యవహారాలు తెలిసిన తదితరులతోనూ లార్డు వేవెల్ రెండుసార్లు సమావేశమైనాడు. ప్రజాపరిషత్తు స్థాపన విషయంలో క్రిప్స్ ప్రతిపాదనలలో వున్నదానికి భిన్నమేమీ జరగబోదు. సర్ స్టాఫర్డు క్రిప్స్, రెజినాల్డు కూప్లెండు ఈ ఉభయులు కూడా చర్చలో పాల్గొన్నారు. ఎన్నికల అనంతరం వివిధ రాజకీయ పక్షాల భారతీయుల ప్రాతినిధ్యంతో వేవెల్ ఒక అనధికార సంఘాన్ని ఏర్పాటుచేయవచ్చునని తోస్తున్నది.

ఇండియా- బ్రిటనుల రాజకీయ చరిత్రలో ఇదివరకెన్నడు ఈ విధమైన అనధికారసంస్థ ఏర్పడియుండలేదని కొంతమంది పరిశీలకులు తెలియజేస్తున్నారు.

ఈ సంస్థ సైస్రాయి ఆశీర్వాదంతో పనిచేస్తుంటుందట. ఇప్పటివరకు భారత దేశ పురోభివృద్ధికి ప్రతిబంధకాలుగా పరిణమించిన వివిధ సమస్యలనుగురించి ఈఅనధికారసంఘం చర్చిస్తుంది.

బ్రిటనులో ప్రీకాన్సిలు నూదిరిగా ఇక్కడ ఈ సంఘం పనిచేస్తుంది.

బర్మా స్వాతంత్ర్యసేన

నాయకునితో మౌంట్‌బాటన్ ఒప్పందము

ఆగ్నేయఏషియా, సైన్యకార్యాలయం, సెప్టెంబరు 8: ప్రపథమమున జపాన్ వారిచే నిర్మింపబడినట్టియూ, తరువాత సర్ విలియమ్స్లిమ్ యొక్క 14 వ సేనతో కలిసి జపాను కెదురుగా పోరాడినట్టియూ, స్వతంత్ర బర్మాసేనలు బర్మా జాతీయ సేనలలోకి త్వరలో చేర్చబడతాయని ఏ. పి. ఐ. ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. స్వతంత్ర బర్మాసేనల నాయకుడైన సాన్ ఆంగ్ సాన్, ప్రముఖ రాజకీయ నాయకుడైన యూబాపే, బర్మా కమ్యూనిస్టు నాయకుడైన థాన్‌టున్ ఈవిషయమై లార్డు లూయీ మౌంటుబాటన్‌తో చర్చలు జరుపుతున్నారు.

జనరల్ సాన్ స్వతంత్ర-బర్మా సేనల విషయమై ఇలా ప్రసంగించాడు: "జపాన్ మా దేశంలోకి రావడం మాకిష్టంలేదు, కాని వారితో చేతులు కలిపితే మాకు స్వాతంత్ర్యంలభిస్తుందనుకొనిపోరాడ్డాము. దేశ స్వాతంత్ర్యమే మావాంఛితము. ఈ సేన ఏరాజకీయపక్షము యొక్కయూసేనకాదు మేము ఆంటీ ఫాసిస్టు లీగుతో చేరిందే దేశ స్వాతంత్ర్య సాధనకొరకే కాని ఇంకా ఏ ఇతర కారణమువల్లనుకాదు. బర్మాయుద్ధంలో బ్రిటిషువారికి సాయంచేస్తామని 1943 లోనే మేము వాగ్దానం చేశాము" స్వతంత్ర బర్మాసేనలోని సైనికులసంఖ్య 10,000 సేనలో 4000 గొరిల్లా లున్నారు. మొత్తం మీద వీరియుద్ధంలో 20,000 జపాన్ సైనికులను హతం చేశారు. జనరల్ సాన్ సేన భవిష్యత్తుగూర్చి ఇలా ప్రస్తావించాడు "ముందు ముందు సేనలోని ఆఫీసర్లను ట్రైనింగ్‌కై ఇంగ్లండుకు పంపటానికి వీలవుతుందని ఆశిస్తున్నాను. నడుమంతరం ఏర్పాటుగా బ్రిటిషు ఆఫీసర్లు సేనకు ట్రైనింగుఇస్తే బాగుండునని అనుకుంటున్నాము."

లార్డ్ లూయీ మౌంటుబాటన్‌తో సంభాషణలు జయప్రదంగ జరిగినాయని రెండు పక్షాలకు ఒక ఒప్పందం జరిగిందనీ ఇతడు అన్నాడు.

ఒప్పందంలోని విపర్యాన్నీ త్వరలోనే ప్రకటింప బడునని తెలుస్తుంది.

కాంగ్రెసు చరిత్ర 2 వ సంపుటం

డాక్టరు పట్టాభి రచన

బందరు, సెప్టెంబర్ 9: కాంగ్రెసు కార్య సంఘసభ్యుడు డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు కాంగ్రెసు చరిత్ర రెండో సంపుటం ప్రచురణకు తయారు చేస్తున్నారు. ఏ జీవశ్చరిత్రం కాంగ్రెసు స్వర్ణోత్సవ సమయానికి డాక్టరుగారే సమగ్రమైన కాంగ్రెసుచరిత్ర 1885 నుంచి 1935 వరకు వ్రాసియివ్వగా అఖిలభారత కాంగ్రెసు కార్యసంఘంవారు ప్రచురించారు. ఇపుడు యీ రెండవ సంపుటంలో 1935 నుంచి 45 వరకు కాంగ్రెసుచరిత్రను గ్రంథస్థం చేస్తారు. వచ్చేడిసెంబరు 26 వ జరగే కాంగ్రెసు షష్టిపూర్త్యుత్సవ సందర్భంలో యీ సంపుటం ప్రచురితమౌతుంది. మొదటి సంపుటం దేశభాషలన్నిటిలోను, ఇంగ్లీషులోను ప్రకటితమై, లక్షలకొద్దీ ప్రతులు వెళ్లిపోయినవి.

జపాన్ చక్రవర్తి హిరోహీటో భవిష్యత్తు

పదవినుంచితొలగించి యుద్ధనేరస్తునిగా విచారిస్తారు



వాషింగటన్, సెప్టెంబరు 9: కొద్ది రోజులలోనే జపాన్ చక్రవర్తి హిరోహీటో నిరుద్యోగి కానున్నాడు. పదవి పోయిన తరువాత ఈయన యుద్ధఖైదీగా విచారింపబడే అవకాశమున్నూ ఉన్నది. అమెరికన్ అధికారులు ఖచ్చితమైన సమాధానము ఏమీ చెప్పకపోయినా ఈవిధంగా జరిగే అవకాశం లేకపోలేదంటున్నారు. ఇతరదేశాలవారు మాత్రం ఆ విధంగానే జరిగితీరుతుందని చెప్పినారు.

టోకియోలో జనరల్ మెకార్థర్ ప్రవేశించడముతో జపాన్ ఆర్థిక రాజకీయజీవితంలో ఒక నూతనాధ్యాయం ప్రారంభమైనది. ఇకముం దెన్నటికీ యుద్ధము సాగింపజాలని విధముగా జపాన్ ఆర్థిక, రాజకీయ సాంఘిక వ్యవస్థలను మార్చివేస్తారు. అందుకుముందు హిరోహీటోను చక్రవర్తిపదోదానుంచి తొలగించివేస్తారు. యువరాజు అకిహీటో తరపున ఒక రీజన్సీని ఏర్పాటుచేస్తారు.

కొన్ని దశాబ్దాలుగా జపాన్ వ్యాపారపారిశ్రామిక జీవితమును యావత్తూ నడిపిన ఎనిమిది కుటుంబాల కూటమి నీ విచ్ఛిన్నం చేస్తారు.

రాజ్యాధికారాన్ని చక్రవర్తి నుంచి లాగివేసి ప్రజల పరంచేయడానికి వీలుగా రాజ్యాంగం మార్చివేస్తారు.

జైనాలో కొందరు చక్రవర్తిని యుద్ధ నేరస్తునిగా విచారించాలని పట్టుబట్టినప్పటికీ అలా జరుగవచ్చునని అనుకోరాదు నారు.

ఆజాద్ - వేవెల్ సమావేశం

(1 వ పేజీ తరువాయి)

భారతదేశములో కారాగారవాసం గురించి బ్రిటిష్ పార్లమెంటులో గావింపబడిన ప్రకటనమును ఆజాద్ గమనించినాడు. అందుకు సంబంధించిన వివిధ కారాగారములలోని పరిస్థితుల నివేదికను తయారుచేసి "ఇందుకేమి చెప్తారా"ని అధికారులను అడుగనున్నాడు.

పోలీసువారి వశంలో ఉండగా దెబ్బతినిపోయిన కాంగ్రెస్ ఆస్తుల సంగతి ఏమిటనిగూడా ఆజాద్ అధికారులను ప్రశ్నిస్తాడు.

రాజప్రతినిధి లండన్‌నుంచి తిరిగిరాగానే ఆజాద్ వేవెల్ సమావేశము జరుగవచ్చునని విషయజ్ఞులు భావిస్తూఉన్నారు. అప్పుడు ఆజాద్ ఈవిషయము లన్నింటిని గురించి చర్చించవచ్చు.

పూనా కార్యవర్గసమావేశం ఈ దఫా అఖిలభారత జాతీయకాంగ్రెస్ మహాసభను ఎక్కడ యెప్పుడు సమావేశపరచడం అనే విషయం గురించికూడా ఆలోచించి నిర్ణయం చేయవచ్చును.

చర్చకు రానున్న ముఖ్య విషయాలు

పూనా సమావేశంలో కార్యవర్గం ఏయే విషయాలను చర్చిస్తుందని ప్రశ్నింపగా అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరికి ఆజాద్ ఇలా చెప్పినాడు.

"నాకూ రాజప్రతినిధికీ జరిగిన ఉత్తర ప్రత్యుత్తరములను కార్యవర్గం పరిశీలించును." జులై 16, ఆగస్టు 24 కూ మధ్యనే ఈ ఉత్తర ప్రత్యుత్తరములు జరిగినవి.

ఈ లేఖల సారాంశం ఏమన్న విలేఖరి ప్రశ్నకు వివరంగా జవాబు ఇవ్వ నిరాకరించినారు. కాని అవి "రాజ్యాంగ వ్యవహారములకు సంబంధించినవి" అని మాత్రం అన్నారు.

రానున్న ఎన్నికలు, వోటరుల జాబితా, ఎన్నికల తేదీలు మొదలైన విషయముల గురించి కార్యవర్గం చర్చిస్తుందని అధ్యక్షుడు ప్రకటించినాడు.

మార్పు చెందిన పరిస్థితుల ననుసరించి భావి రాజ్యాంగ విధానము విషయమై కాంగ్రెస్ ధోరణి ఎలా ఉండాలో కూడా కార్యవర్గం విచారిస్తుంది. కాంగ్రెస్ సంఘముల పునర్నిర్మాణం, పునరుజ్జీవనం ఇత్యాది విషయముల గురించిన్నీ, కమ్యూనిస్టులయెడల కాంగ్రెస్ వైఖరిగురించిన్నీ కార్యవర్గం చర్చించును.

అసఫలీతో ఆజాద్ సోమవారం బొంబాయికి విమానంలో బయలుదేరుతారు.

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 12 ఉదయం పూనా చేరుతారు.

వారంరోజులు జరుగవచ్చు

పూనా, సెప్టెంబరు 8: అనేక ముఖ్య విషయములు చర్చకురానుండుటచే పూనా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశము వారంరోజుల పర్యంతం జరుగవచ్చునని తెలియుచున్నది. బొంబాయి అ. భా. కాం. కమిటీసభ కార్యక్రమ పట్టికను పూనాలో వర్కింగ్ కమిటీ సభ చేయరూరు చేయును. (యు. ప్రె.)

రాష్ట్రములనుండి నివేదికలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9: కాంగ్రెస్ అధ్యక్షులు పటేలానా ఆజాద్‌గారు ఒక ఇంటర్‌వ్యూలో యిట్లు చెప్పిరి: రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘములకు యిటీవల నేను పంపిన తాఖీదులననుసరించి ఢిల్లీ, హరిద్వారు రాష్ట్రము, ఆసాము, బొంబయి, మహారాష్ట్రము సం॥ రా॥ములనుండి వానియందలి ఆర్థిక రాజకీయపరిస్థితులను తెలుపు నివేదికలు నాకు అందినవి. పూనాకాంగ్రెస్ వర్కింగ్ కమిటీసభవారు ఈ నివేదికలను పరిశీలించెదరు.'

వివిధ రాష్ట్రములలోను ముఖ్యముగా సం॥ రా॥ములలోను ఎన్నికల సందర్భమున కాంగ్రెసుకు అనేక ప్రతిబంధకములు కలిగింపబడుచున్నవని, ఎన్నికలను కాంగ్రెసు బాయ్‌కాటు చేయవలెనని రాఫీ అహమ్మద్ కిద్వాయీగారు గావించిన ప్రకటనను చూపగా హూలానాగా రిట్లనిరి. 'ఇది చాలా విషమపరిస్థితి. ఇట్టి ఘర్షణలు ఒక్క సం॥ రా॥ నుండి మాత్రమేగాక యితర రాష్ట్రములనుండిగూడ నాకు వచ్చినవి. ఇట్టి పరిస్థితులలో యెట్టి ఎన్నికా జరుగజాలదు. ఈ విషయమును కాంగ్రెసు వర్కింగ్ కమిటీవారు విచారించి తగుచర్యకై కోరెదరు. యు. ప్రె.

భూలాభాయ్ తీర్పు

(1 వ పేజీ తరువాయి)

భూలాభాయిగారు వాటిని పరిశీలించి, తమ అభిప్రాయాన్ని ఇప్పుడు ప్రకటించారు.

లేపు జరగబోయే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం భూలాభాయి దేశాయిగారి నిర్ణయాన్ని పరిశీలిస్తుంది. కమ్యూనిస్టులంటే దేశంలో ప్రబలివున్న ప్రతికూల భావాన్నీ, కాంగ్రెస్‌నుంచి కమ్యూనిస్టులను తొలగించే అంశాన్నీ గురించి సమగ్రంగా చర్చిస్తారు.

కమ్యూనిస్టులలోగడ ప్రవర్తనకు విచారము తెలిపి, భవిష్యత్ ప్రవర్తన విషయమై తగిన హామీ ఇచ్చే పక్షంలో వారిని కాంగ్రెస్‌లోనే వుండనివ్వవచ్చునని కొంతమంది కాంగ్రెస్‌వారుఅంటున్నారు. ఐతే, కమ్యూనిస్టులు కాంగ్రెస్ కార్యవర్గాలలో స్థానాలు పుండకూడదనికూడా ఈ వర్గాలవారు సూచిస్తున్నారు.

ఏది ఎల్లాగైనప్పటికీ ఈ విషయంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నిర్ణయంకానున్న ఏ. ఐ. సి. సి. సమావేశంలో బాహాటంగా చర్చకురాగలదు.

దేశాయి-గాంధి సమావేశము

పూనా, సెప్టెంబరు 8: నేటి సాయంకాలము బొంబాయినుండి యిప్పటికివచ్చిన శ్రీ భూలాభాయ్ దేశాయిగారు గాంధి మహాత్ముని దర్శనము చేసి మాట్లాడిరి. రేపు మరల గాంధిమహాత్ముని తో మాట్లాడి, రేపు సాయంత్రము వారు బొంబాయికి బయలుదేరి వెళ్లెదరు.

నేడు మంగళదాస్ పక్వాసా, బి. జి. ఖేరు, ఎస్. కె. పటేల్, దాయాభాయ్ పటేలుగారలు సర్దార్ పటేలుగారితో మాట్లాడిరి. (అ. ప్రె.)

మైసూర్‌లో మోటార్ పరిశ్రమ

బెంగళూరు, సెప్టెంబర్ 8: బెంగళూరులో త్వరలోనే ఒక మోటార్ ఫాక్టరీ నిర్మింపబడి నున్నదని శ్రీ జయచామరాజేంద్ర ఆర్యసేవలో ఇన్‌స్టిట్యూట్ విద్యార్థి సంఘసమావేశంలో మైసూర్ ప్రభుత్వ పరిశ్రమ సచివులు శ్రీ ఎల్. సిద్దప్ప చెప్పడినారు. సర్ సి. వి. రామన్ సంఘప్రారంభోపన్యాసం కావించినారు.

రేకిపుంపుట్ల పుర్పత్తికై మైసూర్‌లో వేరొక ఫ్యాక్టరీ స్థాపింపబడుననికూడా సిద్దప్పగారు తెలియజేశారు.

గురువాక్యమా? ప్రేమశాసనమా?

గాంధీజీ కార్యదర్శి ప్యారీలాల్ అవస్థ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5: గాంధి మహాత్ముని కార్యదర్శి శ్రీ ప్యారీలాల్ నాయర్ గారు ఇటీవల ప్రణయోత్సుకుడైనట్లు తెలుస్తున్నది. ఆశ్రమంలోని 16 ఏండ్ల పడుచును అయన వలచినాడట. ఆమెపేరు మనుబేన్. గుజరాతీ ఆడబడుచు. కాని ప్యారీలాల్‌కు ఆయన వలచిన చిన్నదానికి 27 ఏండ్ల వయోభేదమున్నదనిన మహాత్ముడు యీ పెండ్లికి ఒప్పలేదట.

ప్యారీలాల్ జన్మతః పంజాబీవాడు. ఇంతకాలము తన సోదరి డాక్టరు సుశీలా నాయరు లాగానే ప్యారీలాల్ కూడా పెండ్లిచేసుకోకుండా గాంధీజీని ఏకమనస్సుతో సేవిస్తున్నాడు. కాని బ్రహ్మచర్యానికి అలవడిపోయిన ప్యారీలాల్‌కు ఇప్పుడు ప్రణయేచ్ఛకలిగింది.

లోగడ, ఇప్పటి కాంగ్రెస్ కార్యదర్శి జె. బి. కృపలానీగారుకూడా బ్రహ్మచారిగా ఉండిఉండి 47-వ యేట సుచేతా అనే ఆమెను పెండ్లి చేసుకున్నాడు. అప్పుడుకూడా వారి ఉభయులకూ వయస్సులో ఉన్న అంతరాన్ని బట్టి గాంధీ మహాత్ముడు ఆదాంపత్యానికి ఒప్పలేదు. ఆక్షేపించాడు కూడాను. ఈవిషయాలలో గాంధీజీకి చాలా పట్టింపు ఉన్నది. వయస్సులో ఇంతతేడా ఆయనకు గిట్టదు.

ప్రస్తుతం ఈవిషయంలో ఏదో ఒకటి తేల్చుకోమని గాంధీమహాత్ముడు ప్యారీలాల్‌కు ఖరాఖండీగా చెప్పి, అలా తేల్చుకొనేవరకు తనకార్యదర్శిగా చేయవల్సిన నిత్యకృత్యానికి ఆటవిడుపు ఇచ్చారు. గురువాక్యమా? ప్రేమశాసనమా? అన్న సంధిలో పడిపోయి ప్యారీలాల్ నాయరు ఇప్పుడు బొంబాయిలో కూర్చొని విషయమా ప్రణయమా అని విచారించుకుంటున్నాడు. ఇంతలో అతనిస్థానానికి కోరలాల్ మహ్రూవాలాగారు కార్యదర్శిగా పనిచేస్తున్నారు. (అ. బ. పత్రిక)

మదరాసు రేడియో

సెప్టెంబరు 11 మంగళవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8.30; మ॥ 2.30 కోట రామప్పయ్య (ఫిడేలు) మ॥ 2.10; సా॥ 6-0 మస్తాన్. సా॥ 4-30 పిల్లలకై తెలుగులో ప్రసారం. సా॥ 5.30; సా॥ 7-15 కమల విమల. రా॥ 8-0 శ్రీ జి. యస్. బాలసుబ్రహ్మణ్యం (భారతిపాటలు) రా॥ 8.30 తిరువనంతపురిలో వార్త. తమిళనాటకం. రా॥ 9-40 తిరువనంతపురిలో వార్త.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2.5; సా॥ 7-30 తెలుగులో వార్తలు. సా॥ 7.0 రసరంగిని. సా॥ 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 జే. వి. రామన్. సా॥ 6-0 సుందరేశమొదలియార్ (మురళి) 6-45 సరోజ రాజాంగం. రా॥ 8-0 మదరాసులో వార్త. శ్రీ జి. యస్. బాలసుబ్రహ్మణ్యం. రా॥ 8-30 తమిళనాటకం. రా॥ 9-40 యస్. సి. వసంతకోకిలం, రేడియో దావ్యగోష్ఠి - భారతిపాటల కార్యక్రమం.

నోటీసు

కర్నూలు జిల్లా కోయిలకుంట్ల

తాలూకా అన్నవరం గ్రామం కాపురస్తులయిన గజ్జల పుల్లారెడ్డి అను వతను, భార్య అయిన పెంగమ్మకున్న ఒక కుమార్తె, ఒక కుమారుని, వవలి కుమారు మూడుసంవత్సరముల క్రింపట intestate గా గతించి పుంటున్నాడు. అతనికుమార్తె, కుమారుడున్న, యిద్దరిల గతించినారు. లేటు గజ్జల పుల్లారెడ్డి తదనంతరం అతని తాలూకు స్థిరచరాస్తులయందు, భార్య అయిన పెంగమ్మకు, నిత్య హక్కు మాత్రము వుంటున్నది. మాక్లయింటు అయిన గజ్జలమద్దులేటి తండ్రి చిన్న వెంకటరెడ్డిన్ని, లేటు పుల్లారెడ్డి తండ్రి పెన్నా రెడ్డి, యిద్దరు జనక సహోదరులు. Limited owner అయిన, యంగమ్మ తదనంతరము, లేటు పుల్లారెడ్డి తాలూకు యావత్తు స్థిరచరాస్తులకు, మాక్లయింటు సమీప వుత్తరవారస్సుగా వుంటున్నాడు. లేటు పుల్లారెడ్డి చనిపోవునప్పటికి, లోకులకు యెలాంటి బాకీలుగాని వుండినవి లేదు. అతనికి దస్త్రమున్న, పగడున్న, వెండి, బంగారము, సొత్తులున్న, యింకను పెలగల చరాస్తులున్న, రెండు యిండ్లున్న స్థలం 1 కి రు. 1000-0-0 లు ఆదాయము వొచ్చెయిరవై యకరముల భూమిన్ని, వుంటూ వున్నది. Limited owner అయిన పెంగమ్మ, లోకులకద్ద ఋణములు చేయవలసిన అవసరముగాని, ఆయమ పెన్నిటి తాలూకు ఆస్తులను, యేవిధముగాగాని అన్యాక్రాంత పఱచుటకు, legal necessity లేదు. కాబట్టి యెవరేగాని, ఆమెకు బాకీలు యివ్వకూడదు. ఆయమతో ఆయకములకుగాని, క్రయములకుగాని దీర్ఘకవుల్లకుగాని, మునిగతులకుగాని తీసుకొనకూడదు. అట్లు యెవరేగాని చేసినయెడల సదరు transactions యేవిగాని వుల్లరవారస్సు అయిన మాక్లయింటును, యేసందర్భములోనైన బాధించవు. మరియును మాక్లయింటు సదరు transactions నురించి తెచ్చేదావాఖర్చులకు, జవాబుదారిగా వుంటున్నారని అందరికి యిందునెంట ఖండితముగా తెలియచేయడమైనది.

సంధ్యాల } యన్. నరసింహాచార్లు,
8-9-45 } బి.ఏ., బి.యల్., వక్కీలు.

నరములకు : మెదడుకు

అశ్వగంధాదిలేహ్యం

బంగారము : కస్తూరి గలది

మేహము, నిస్త్రత్వ, శుక్రనష్టము, పిర్యము పలువడుట, నరములబలహీనత, మధ్య నపుంసకత్వము, మొదలగునవి మాయమై పుష్టి రేజస్సు కలుగును, సంభోగశక్తి అతిశయించును. అత్యంత పిర్యవృద్ధికరము, బుద్ధిదోషనివేయువారికి అమృతము. అత్యద్భుతలబ్ధకర రసాయనం. (20 రోజులకు) 20. ఉ. ఇర్పి రూ. 3/4 : పోస్టు ఖర్చులేదు.

చరకాశ్రమము

92, పట్నంబజారు : : గుంటూరు.

బ్రాంచీలు :- (1) ఇన్నిసిపేట, రాజమండ్రి. (2) నరసాపురం. (3) వరంగల్. (4) ఒంగోలు.

రు. 2000 బహుమతి

దిలప్పు హెయిర్ ఆయిల్ నెం. 501 వెంట్రుకలకు ప్రకృతిసిద్ధమైన విటమిన్ ఆహారము. దీనిలో బట్టతల, పొట్టివెంట్రుకలు, చెవిదు బలహీనత, తలదొప్పి, నిద్రలేమి మున్నగువాటిని సరిపరచు గుణములకలదు. వెంట్రుకలను పుదుళ్ళనుండి నల్లపరచును. బుద్ధి ఖరీదు 3/- 3 బుడ్లు (పూర్తిమోతాదు)కు పోస్టేజి పుచిరం. తృప్తిచెందిన కాతాదారులనుండి అయాచితముగ పెక్కు యోగ్యతాపత్రములు వచ్చియున్నవి. యోగ్యతాపత్రములు నిజమైనవికావని రుజువుపరచువారికి రు 2,000/- లు బహుమతి యివ్వబడును. ఆలస్యముకాకుండ నేడే ఆర్డరుచేయుడు. జాబులు యింగ్లీషులో వ్రాయవలెను. C (2-29)

IMPERIAL CHAMBER OF SCIENCE,
P. A. P. B. 61. LAHORE.

మీ గుండెలోగల పైత్యమును ప్రకోపించుము

రసభస్మమును వాడ నవసరము లేదు. మీ పడక నుండి బలముతోను ఉత్సాహముతోను దుముకగలరు

ప్రతిదినము మీ రిదయలో నుండి రెండు పింటుల పైత్యరసము ప్రేగులలోనికి ప్రవహించుచుండవలెను. ఈ పైత్యరసము ధారాళముగా ప్రవహించనియెడల, మీరు రిన్న ఆహారము తీర్చడము కాదు. అది ప్రేగులోనే బిగిలిపోవును. అందువల్ల విరేచన బద్ధక చేర్పడును. దేహమందలి విషమలుమై నీరసము నిస్సత్తువ యేర్పరి ప్రపంచము దుర్భరముగా దోరును.

పేదిమందులు రాత్రిపిర నుభమునే కలిగించును. ప్రేగులు బలినంత మాత్రమున అస్వస్థత లొలగిపోదు. ఈ రెండు పింటుల పైత్యరసము రిదయలో నుండి ప్రేగులలోనికి లాధాళముగా ప్రవహించుటకు కార్టర్సు మాత్రలు తడపరించును. అందువల్ల మీకు మంచి చురుకుదనము కలుగును. ఇది నిరపాయకరమైనది. నెమ్మదిగా పనిచేయును. అయినను పైత్యరసప్రవాహమునకు అద్భుతముగా పని చేయును. ... వ్యాపారి మీద కార్టర్సు లిటిల్ లివర్ పిల్సు (Carter's Little Liver Pills) అను పేరు గమనించి కొనుము. ఇవి కడుపులను వాడవద్దు.

CARTER 27

వార్తావళి

గూడూరులో తాలూకా రైతుసంఘ వార్షికోత్సవం గత 21 వ పరుచూరి రామకోటయ్యగారి అధ్యక్షతన జరిగింది. గూడూరు నెమ్మలూరుమంచి నీటి సంఘపు తీపిజలాలని తీర్మానించారు. పెట్లేటి సుబ్బరామిరెడ్డిగారు అధ్యక్షులుగా వెన్నూరు రంగారెడ్డిగారు కార్యదర్శిగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

పవనల కోదండరామయ్యగారు అధ్యక్షులుగా, పొట్టేటి వెంకటేశ్వర్లుగారు కార్యదర్శిగా బలవరంలోని విద్యార్థి గ్రంథాలయం కార్యవర్గం ఎన్నికలు జరిగినవి.

అచ్చంపాలెంలో గత 22 వ గ్రామ చేనేత పారిశ్రామిక సభ బట్టుకోటి సుందరరావుగారి అధ్యక్షతన జరిగింది. బట్టు వెంకటేశ్వరరావుగారు అధ్యక్షులుగా, నందం సిద్ధలింగంగారు కార్యదర్శిగా కార్యవర్గం ఎన్నికలు జరిగినవి.

గోపాలపురంలో రాజరాజ నరేంద్ర గ్రంథాలయ వార్షికోత్సవం గత 21 న. వి. కృష్ణారావుగారి అధ్యక్షతన జరిగింది. పాపూరి నాగభూషణం, అడ్డునిల్లి శ్రీనివాసరావు, కొడాలి లక్ష్మీనారాయణ కష్టమూడి వెంకటరత్నంగార్లు మాట్లాడారు. పావులూరి వెంకయ్య చౌదరిగారు అధ్యక్షులుగా, పావులూరి ఆనందయ్యగారు కార్యదర్శిగా గ్రంథాలయానికి కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

బెజవాడ సిటీ యువజనసంఘ ప్రచారకుల సమావేశం గత 26 న ఉప్పలపాటి రామచంద్రరాజుగారిఅధ్యక్షతన జరిగింది.

గుంటూరులో జిల్లావిద్యార్థి కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం గత 26 న కే. బాలిరెడ్డిగారి అధ్యక్షతన జరిగింది.

ఆంధ్రరాష్ట్ర ప్రెస్ వర్కర్సు యూనియన్ బెజవాడ బ్రాంచి వార్షికోత్సవం జోస్యభట్లు సత్యనారాయణగారి అధ్యక్షతన జరిగింది. బి. అప్పలస్వామిగారు అధ్యక్షులుగా, ఎం. వెంకటేశ్వరరావుగారు కార్యదర్శిగా కార్యవర్గం ఎన్నికలు అయినవి.

మద్దికెరలో నిర్బంధోచిత ప్రాథమిక విద్య గత 21 న ప్రారంభింపబడింది.

గూడూరు రైలుస్టేషన్ దగ్గిర ముత్యాలపేటలో గత 19 న 30 పూరిళ్లు, గడ్డివాములు తగలబడినవి.

పత్తెనపల్లిలోని ఎస్. ఎస్. బి. వి. ఎస్. జి. హిందూ హైస్కూలు వార్షికోత్సవం ఎ. వి. సుబ్బారావు (డి. ఇ. ఓ)గారి అధ్యక్షతన జరిగింది,

నండూరి ప్రసాదరావు, చింతం సత్యనారాయణదాసు, అల్లూరి వెంకటకృష్ణంరాజు, కందికట్ల నాగభూషణం, అల్లూరి వెంకట్రామరాజుగార్లు గత 22 న కాకినాడ కలక్టరుదగ్గిరికి రైతు సమస్యల విషయం రాయబారం వెళ్లారు.

ప. గో. జైలమందల పరిషత్తు మల్లంపల్లి అచ్యుతలింగంగారి అధ్యక్షతన గత 25 న తణుకులో సమావేశమైనది. చాగంటి అప్పన్నశాస్త్రిగారు అధ్యక్షులుగా మల్లింపల్లి అచ్యుతలింగంగారు కార్యదర్శిగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు, శైవ మహాపీఠం తరఫున వేదపాఠశాలను స్థాపించుటకు తీర్మానించారు.

ఒంగోలుతాలూకా కిసాన్ కాంగ్రెస్ వారు రావినూతల గ్రామంలో గత 21 న పోలిశెట్టి యల్లమందశ్రేష్టిగారి అధ్యక్షతను సభచేశారు. కొసరాజు అమ్మయ్య నాదెండ్ల వెంకటేశ్వరరావుగార్లు మాట్లాడారు.

బందరు పట్టణ విద్యార్థి కాంగ్రెస్ సమావేశం గత 21 న జరిగింది. ఆర్. రామకృష్ణ శాస్త్రిగారు అధ్యక్షులుగా, ఎస్. సత్యనారాయణ రావుగారు కార్యదర్శిగా కార్యవర్గం ఎన్నికలు అయింది.

పర్వతిగ్రి తాలూకా చేనేతపారిశ్రామిక సంఘ కార్యకర్త సమావేశం గత 20 న రాపర్తి హనుమంతరావుగారి అధ్యక్షతన సమావేశమైంది. చేనేత నూలు ధరల కంట్రోలుతగదని, జిల్లాకు నూలు కోటాను హెచ్చించాలనీ తీర్మానించారు.

సల్లూడు తాలూకా గామాలపాడు యువజనసంఘ సర్వసమావేశం అప్పిరెడ్డిగారి అధ్యక్షతన గత 19 న జరిగింది. చిట్టిప్రోలు సీతారామయ్యగారు అధ్యక్షులుగా, కొమ్మా రామకోటిగారు కార్యదర్శిగా కార్యవర్గం ఎన్నికలు జరిగినవి.

భట్టిప్రోలులో మహమ్మదీయ విద్యార్థి ఫెడరేషనువారు జనాబ్ యం. బ. ఖాన్ గారి అధ్యక్షతన సభచేశారు.

దుర్లలో గ్రామ చేనేత పారిశ్రామికుల సభ గత 23 న అల్లక సుబ్బన్నగారి అధ్యక్షతన సభ జరిగింది. ఏనాల సూర్యారావు, మూలు వీరరాజుగార్లు అధ్యక్ష కార్యదర్శులుగా కార్యవర్గం ఎన్నికలు జరిగినవి.

బూరగపల్లిలో గత 19 వ డా॥ పోలాకి శ్రీనివాసరావుగారి అధ్యక్షతన విద్యార్థి సేవాసంఘం స్థాపింపబడింది. ఆరవల్లి శిష్టి పంతులాచార్యులు, ఆరవల్లి కన్నారాజ గోపాలాచార్యులుగార్లు అధ్యక్ష కార్యదర్శులుగా కార్యవర్గం ఎన్నికలు జరిగినవి.

అత్తూరి లక్ష్మీనృసింహ సోమయాజి శతవర్ధంతి

గుంటూరు

నుద్దిగంటి బసు బ్బయ్య శ్రేష్ఠిగారి అధ్యక్షతన ఆగస్టు 30 న జరిగింది. పాలిశెట్టి ఆదినారాయణ సుప్త, త్రిపురమల్లు లక్ష్మయ్య సుప్త, యిలింద్ర రంగనాయకులు గారలు మాట్లాడారు.

జగ్గయ్యపేట

ఆర్యవైశ్య గ్రంథాలయం వారు శ్రీ వారి ఛాయాచిత్రాన్ని ఊరేగింపు చేశారు. జాలి రాయపూడి మురహరిరావుగారు మాట్లాడారు.

రేపల్లె

తటవర్తి రామమోహనరావుగారి అధ్యక్షతను సభ జరిగింది.

మడకశిర

ఆర్యవైశ్య యువజన సంఘంవారు ఉత్సవం జరిపారు. కె. వి. రామదాసుగారు శ్రీ వారి జీవితాన్ని గూర్చి చెపారు.

పొన్నూరు

పొన్నూరు ఆర్యవైశ్య యువజన సంఘంవారు ఆగస్టు 30 వ శ్రీ ఆమ్మాగారి లక్ష్మీనృసింహ సోమయాజులవారి శతాబ్దోత్సవము గత 30 న జరిపారు. మండవ వెంకటరెడ్డిగారి అధ్యక్షతన సభ జరిపారు. జవ్వాది సుబ్బరాయ సుప్త, నా. సుబ్బారాయ శ్రేష్ఠి, క. కాశీరామారావుగార్లు శ్రీ వారి జీవిత వుపదేశములను గురించి వుపన్యసించిరి.

దివి, తా. విద్యార్థి కాంగ్రెస్ మహాసభ

పై మహాసభ అవనిగడ్డలో కల్లూరి సుబ్బారావుగారి అధ్యక్షతన ఈ 15, 16 లలో జరుగుతుంది. వి. ఎస్. మూర్తిగారు ప్రారంభిస్తారు. వైజ్ఞానిక సభకు కాశేశ్వరరావుగారు అధ్యక్షులు, మానికొండ సత్యనారాయణశాస్త్రిగారు ప్రారంభకులు.

పరువునష్టం దావా

భీమవరం, సెప్టెంబరు 5: 25-7-45 తేదీ 'ప్రజాశక్తి' పత్రికలో 'కంచుకాగడా' శీర్షికకింద తిమ్మనరించి వ్రాసిన వ్రాతలు తమ పరువుకు భంగంకలిగించేవిగా ఉన్నాయని, గోకరాజు శ్రీరామరాజుగారు (తాలూకా కాంగ్రెస్ సంఘ అధ్యక్షులు) భీమవరం డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో పై పత్రికా సంపాదకులమీద నేడు దావాచేశారు.

హిందీ అభ్యాసము

మాచెర్ల, సెప్టెంబరు 4: విజ్ఞానసమితిలో యన్. హనుమంతరావుగారు స్థాపించిన హిందీ పఠశాలకు నేడు ప్రమోదకుమార చటర్జీగారు ప్రారంభోత్సవం చేశారు. హిందీభాషను వాడుకకు 6 నెలలలో ఎలానేర్చుకో వచ్చునో హనుమంతరావుగారు వివరించారు. వందనవాచకంతో సభముగిసినది.

పొగాకు రైతులపైని నిబంధనలను రద్దు చేయాలి

ఏలూరు, సెప్టెంబర్ 3 : కలగర నాగభూషణంగారి అధ్యక్షతను ప. గో. జిల్లా రైతు సంఘ కార్యకర్త సమావేశం జరిగింది. పొగాకు పండించే రైతులమీద ప్రభుత్వం విధించిన నిబంధనలను నిరసిస్తూ, వాటిని రద్దుచేయ కోరారు. కొవ్వలిలో రైతులకు హరిజనులకు సంబంధించిన పరస్పర విభేదాలను పరిష్కరించేందుకు కలగర నాగభూషణం చౌదరి, భోగరాజు బుచ్చి రామయ్యగారలు గల ఉప సంఘాన్ని నియమించారు.

కృతి సమర్పణ

కవిరాజు మల్లాది విశ్వనాథశర్మగారి అధ్యక్షతన కాకుదీ పరిమత్తువారు 26 న కామకుర్తివారి సత్రములో చేసినసభయందు సూకుల రామదాసు పంతులుగారు కవిశేఖర శ్రీ॥ శే॥ భోగరాజు నారాయణమూర్తిగారి చిత్రపటా విష్కరణ చేశారు. శ్రీ శేషుని కవిసార్వభౌమ రామదాసు చరిత్రను ఆయన ఆధిష్టప్రకారము పెద్దకుమారుడు రామయ్యగారు రాయగారు శ్రీరామచంద్ర మూర్తికి సమర్పణచేశారు. కవితా విశారద పంతుల లక్ష్మీ నారాయణశాస్త్రిగారు కృతిని అర్పించారు. కవిశేఖరుని ఉత్తమ కావ్యమగు కంకణమును సరించి ఆకెళ్ల అరుణాచలశాస్త్రిగారు ఉపన్యసించారు. వారి అముద్రిత గ్రంథాలను అచ్చు వేయించడానికి వారికుటుంబ సహాయానికి ఆంధ్రులు తోడ్పడాలని విశ్వనాథ కవిరాజు గారన్నారు. క్రొవ్విడి రామంగారి వందనవాచకంతో సభ ముగిసినది.

గాంధీజీ నవ్య ప్రపంచ వ్యవస్థ

శంకరరావ్ దేవ్‌గారి ఉపన్యాసము

బొంబాయి, సెప్టెంబరు 7 : నేటికాలపు 'సత్యాన్వేషణ-ప్రేమ-సహకారపథము' యొక్క ప్రారంభోత్సవము జరుపుటకు కార్యనిర్వాహకవర్గ సభ్యులైన శ్రీ శంకరరావు దేవ్‌గారిలా ఉపన్యసించారు: "కర్మకులను కార్మికులును తమకాయకష్టముతో వ్యుత్పత్తి చేయుచున్న ఐశ్వర్యానికి తామే సొంతదారులుగా ఉండేటువంటివన్నీ తరతమ భేదాలు లేనటువంటివన్నీ, ఒక ప్రపంచ వ్యవస్థను స్థాపించడానికి గాంధీగారు ప్రయత్నిస్తున్నారు. ప్రపంచంలో ఇట్టిసంఘాన్ని స్థాపించడానికై గాంధీగారి అహింసయే ఉత్కృష్ట సాధనోపాయము. ఈ ప్రయత్నంలో ఇతర పద్ధతులన్ని విఫలమైనవి. ప్రజాబాహుళ్యము కష్టించివుత్పత్తిచేసే సౌఖ్యాన్ని కొద్దిమంది దుర్వినియోగ అనుభవించడం అన్యాయము. ఆధునిక సంఘంలో ఈ అన్యాయము నెలకొని ఉండటంచేతనే ప్రపంచమందు శాంతి సహకారాలు స్థాపించడానికై చేసే ప్రయత్నాలన్నీ పమ్మయిపోతున్నవి. సామ్రాజ్యతత్వమునకు పెట్టుబడిదారీవిధానమునకున్నూ హింసయే ఆధారము. సమానతా స్వాతంత్రాల కొరకే ఈ ప్రపంచ యుద్ధము జరుగుచున్నదని విశ్వసించిన వారందరికీ, బ్రిటను తన వలస రాజ్యములను, సామ్రాజ్యమును వదులుకొన దలచలేదని చర్చిల్ చేసిన ప్రకటనతో ఆశాభంగము కలిగినది."

రష్యాగూర్చి ప్రస్తావిస్తూ దేవ్‌గారిలా అన్నారు: నవ్యసంఘ వ్యవస్థను స్థాపించడానికై రష్యాలో జరిగిన ప్రయత్నాల వలన వెనుకటి ఘనస్వాములు పెట్టుబడిదారులు నిర్మూలింపబడిన మాట వాస్తవమే, కాని, వారిస్థానానే ఇప్పుడు మానేజర్లు, శాసకులు, అనే కొత్తవర్గ మొకటి జన్మించింది. ఇప్పుడు రష్యాలో నెలకొని ఉన్న ప్రభుత్వము నియంతృత్వ విధానమను నవలంబించు చున్నది; రష్యా యొక్క ఇప్పటి ప్రభుత్వానికి, వెనుకటి సామ్రాట్ శాసనానికి సంపూర్ణ సాదృశ్యమున్నది. అహింసా సత్యాగ్రహాలద్వారా మహాత్మా గాంధీగారు స్థాపించదలచిన నవ్యసంఘ వ్యవస్థలో ఇప్పటి సంఘంలో కనిపించే దోషములేమీ ఉండవు. ఈ సంఘాన్ని స్థాపించడాలికై గాంధీజీ అవలంబించే విధానంలో అంతర్యుద్ధంకాని వర్గయుద్ధంకాని జరుగడానికి అవకాశం లేదు. ఈ నవ్య వ్యవస్థలో కార్మికులు భాగ్యవంతులుతో సమాన ఫాయాన ఉంటారు. కార్మికులకు తాము వ్యుత్పత్తి చేస్తున్న ఐశ్వర్యం మీద అధికారం ఉంటుంది. ఇక భాగ్యవంతులు తమకుగల ధనాన్ని ప్రజాశ్రేయస్సుకై వినియోగిస్తారు. ఇట్టి ఉపయుక్త సంఘాన్ని గాంధీజీ అహింసబ్వారా స్థాపించడానికై పూనుకొనియున్నారు."

ఏ. ఐ. సి. సి. కి విదేశ ప్రతినిధులు

బొంబాయి, సెప్టెంబరు 8: బొంబాయిలోని 20 మంది విదేశీయ ప్రభుత్వ ప్రతినిధులను (కౌన్సిల్స్)ను ఏ. ఐ. సి. సి. సభకు బొంబైరాష్ట్ర కాంగ్రెస్ ఆహ్వానించబోతున్నదని తెలుస్తున్నది. అమెరికా, చైనా, ఈజిప్టు, డెన్మార్కు, చెకోస్లవాకియా ప్రతినిధులు హాజరవుతారు.

'బ్లాక్ డ్రాగాన్ రద్దు'

టోకియో, సెప్టెంబర్ 7: జపాన్‌లో 'బ్లాక్ డ్రాగాన్' రహస్య సంఘాన్ని రద్దుచేసి వేశారు. ఏ. డి. పి.

జపాన్ జనరల్ హత్య

టోకియో, సెప్టెంబరు 8 : జపాను శరణు వేడుచున్నట్లు హిరోహితో చక్రవర్తి చేసిన ప్రకటన ప్రజలకు తెలియకుండా నుంచాలనే ఉద్దేశ్యంతో ఉగ్రవంశులైన జపాను యువక సైనికోద్యోగులు కొందరు ఆగస్టు 14 వ తేదీని ఒక జపాన్ జనరలును చంపారనే వర్తమానం యీవాళ తెలుసుబడెను.

డిటెన్యూల అనారోగ్యం

రాజమండ్రి, సెప్టెంబరు 6: యింకా విడుదలకాని డిటెన్యూల ఆరోగ్యమును గూర్చి విడుదలయినవారిని ఆంధ్రపత్రికా విలేఖరి సంప్రదించగా, సర్దార్ చంద్రోత్‌గారు తలనొప్పివల్ల నిరంతరం బాధపడుతున్నారనీ, 12 పౌన్లు తూకం తగ్గారనీ, ఐ. పి. గోపాలన్‌గారు కడుపునొప్పితో బాధపడుతూన్నారనీ, 15 పౌనులు తగ్గారనీ, కె. టి. కుంజిరామన్ నంబియార్‌గారు గుండెనొప్పితో బాధపడుతూన్నారనీ ఎనిమిది పౌనులు తగ్గారనీ తెలియవచ్చింది.

కేల్పాకులో ఆంధ్రగాన కళామండలి వారు 10 వ తేదీన వినాయకచవితిమహోత్సవం జరిపెదరు. కె. సుబ్బలక్ష్మిగారు గాత్రం. వీణ సుబ్బన్నగారి ఫిడేలు అట్లూరి వెంకటేశ్వరరావుగారి మృదంగం పాట కచేరి జరుగును. కొప సుబ్బరావుగారు అధ్యక్షత వహింతురు.

సం. రా. కాం. సంఘ కౌన్సిలు సమావేశం

కాంగ్రెసు - కిసాన్‌సంఘ బాంధవ్యాలు

అలహాబాదు, సెప్టెంబరు 7: సం. రా. కాం. సంఘముయొక్క కౌన్సిలువారు నేటిసమావేశంలో అనేకతీర్మానాలు గావించారు. కౌన్సిలు తిరిగి రేపుప్రాద్దున సమావేశమగును.

కిసాన్ సంఘముల వ్యవస్థాపన విషయమునూ, కాంగ్రెసు కిసాన్‌సంఘముల పరస్పర బాంధవ్యముల విషయమునూ సమావేశమందు చర్చింపబడినవి; రేపటి సభలో ఈ విషయములు తిరిగి పరిశీలింపబడును. ఈ సందర్భంలో ఒక ప్రకటన విడుదలచేయడానికిగాను రాష్ట్రకాంగ్రెసు సంఘ అధ్యక్షుడైన శ్రీ ఎస్. కె. డి. పాలీవాల్‌కు కౌన్సిల్ వారు అధికార మిచ్చారు. పాలీవాల్ పత్రికలకి ప్రకటన విడుదల చేశాడు: "కౌన్సిల్ ఒక తుది నిర్ణయానికి వచ్చే దాకా కాంగ్రెసు సేవకులు కిసాన్ సంఘంలో పెట్టుకొన్న ప్రమేయాలన్నీ ప్రస్తుతానికి విరమించుకోవలసినదని కౌన్సిల్‌వారు తీర్మానించారు. కాంగ్రెసుతో సంబంధమున్న కిసాన్ సంఘముల ప్రముఖ వ్యవస్థాపకులను ఆచార్యవేంద్ర దేవ్ ఈ విషయము తెలియజెప్పి వారిచే దీనిని అంగీకరింపజేయడానికి ప్రయత్నిస్తారు. కాంగ్రెసు సేవకులందరు కౌన్సిలు సలహా ననుసరించి నడుచుకుంటారని ఆశిస్తున్నాను."

నేటి సమావేశంలో కొన్నిలు వారు స్వతంత్ర భారతసేన విషయమై ఒక తీర్మానం కావించారు. స్వతంత్ర భారతసేన లోని ఆఫీసర్లను, సైనికులను సాధారణ యుద్ధఖైదీలుగా పరిగణించవలసినదని, వీరిపై శిక్షవిధించినట్లయితే ఇంగ్లండు భారతదేశాల స్నేహాభివృద్ధికి ఇది అవరోధము కాగలదనీ తీర్మానింపబడినది.

రాష్ట్ర జైళ్లలో అవలంబింపబడుతున్న పద్ధతులు నిర్దాక్షిణ్యమనీ, హింసాత్మకమనీ, అమానుషమనీ వీరింకొక తీర్మానం కావించారు. జైలు అధికారులు ప్రతి స్వల్పవిషయానికి రాజకీయ ఖైదీలను కొడుతున్నారనీ, వీరు జైలు రూళ్లను పాటించడం లేదనీ తీర్మానంలో తెలియజేశారు. బెరైలీ సెంట్రల్ జైలులో దివాన్ సింగ్ చనిపోవడం ఆజైలులోని ఘోరపరిస్థితులకు ఒక విషాద నిదర్శనమనీ చల్లనికొండ ప్రదేశాలలో పుట్టిపెరిగిన రాజకీయఖైదీలను ప్రత్యేకంగా మండు వేసంగిలో వేడిప్రదేశాలలో ఉన్న జెయిళ్ళకు బదిలీ చేయడం అమానుషమనీ దీని వలన ఇప్పటికే అనేకులు మరణించారనీ కౌన్సిలువారు విమర్శించారు. వేరొక తీర్మానంలో కౌన్సిలువారు యు. పి. లోని రాజకీయ బాధితుల సహాయ సంఘం చేస్తూవచ్చిన సేవను మెచ్చుకుంటూ, ప్రజలు ఈ సహాయనిధికి విరివిగా విరాళాలివ్వవలసినదని విజ్ఞప్తిచేశారు.

చేరశక్షణ నిబంధనలను ఇంకా రద్దు చేయనందుకు తమ అసమ్మతిని తెలియజేస్తూ కౌన్సిలు వేరొక తీర్మానము కావించెను.

ఎన్నికపదవుల నాక్రమించిన కాంగ్రెసు సేవకులలో గత మూడేళ్లుగా కాంగ్రెసు రాజకీయ నీతికి విరుద్ధముగా ప్రవర్తించినవారి పేర్లను రేపటి సమావేశముముందు పెట్టవలసినదని కార్యదర్శికి కౌన్సిల్ తెలియజేసినది. కాంగ్రెసు నిబంధనల ప్రకారము వీరి విషయమై తీసుకొనవలసినచర్యగూర్చి కౌన్సిలువారు రేపటిసమావేశంలో ఆలోచిస్తారు.

ఆర్. ఎస్. పండిట్ చంద్రఖాల్ జోశీ ఇంకా కొంతమంది మరణించినందుకుగాను కౌన్సిలు దుఃఖమును వెలిబుచ్చుచు ఒక సాంత్వన తీర్మానము కావించెను.

కమ్యూనిస్టులు-కాంగ్రెసు

అలహాబాద్, సెప్టెంబరు 6 : సం. రా. కాంగ్రెసు సంఘముయొక్క కౌన్సిలు భారతకమ్యూనిస్టు పక్ష సభ్యుల విషయమై జరిపి కాంగ్రెసు అవలంబించవలసిన వైఖరిగూర్చి దీర్ఘాలోచనలు జరిపారు. భారత కమ్యూనిస్టు పక్షము జాతీయవిరుద్ధమును కాంగ్రెసు పత్రికూలమును అయిన విధానము నవలంబించుచున్నందున కాంగ్రెసులోని ఎన్నిక కమిటీలనుండియు ఎన్నిక పదవులనుండియు, కాంగ్రెసు ప్రాతినిధ్యమునుండియూ కమ్యూనిస్టులను బహిష్కరించవలెను అని కౌన్సిలువారు కాంగ్రెసు నిర్వాహకవర్గమునకు సిఫార్సు చేయ నిశ్చయించుకొన్నారు.

డా॥ బామా కాసరాకున్నాడు

సాన్ ఫ్రాన్సిస్కో, సెప్టెంబర్ 7: బర్మా ప్రధాని డా॥ బామా ఆగస్టు మధ్య కాలములో బర్మానుండి ఇంగ్లాండు జర్మనీ పర్యటనకు కాసరాకున్నాడు. సయాంలోని జపాను రాయబారి యీ విషయమును విచేశాంగ కార్యాలయానికి తెలిపాడని యీ దినం టోకియో రేడియో ప్రకటించింది. అ. ఆ. ప్రె.

ఈ దీ అభినందనములు

మా నిజపరిస్థితు లను గ్రహించి ఇంతవరకు గడచినకష్టదినాలలో, మాకు సహాయపడిన అనేకమంది మామిత్రులకు మా అభినందనములు.

వారిసహాయముతోనే భారి శుభమునకు ఎదురుచూచుచున్నాము.

ది
తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ, లిమిటెడ్.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

నోటీసు

తిరుపతిలో బ్రహ్మోత్సవము

యుద్ధఫలితముల కారణమువల్ల, తిరుపతిలో రాబోవు బ్రహ్మోత్సవమునకుగాను వెళ్లదలంచిన యాత్రీకులకు ఎటువంటి సౌకర్యములు కలుగజేయుటకుగాని, చార్జీలలో కన్సెషన్ యిచ్చుటకుగాని వీలుపడవో తెలియపరచుటకు కంపెనీవారు చింతించుచున్నారు.

కాబట్టి యీ వుత్సవమునకుగాను తిరుపతికి ప్రయాణము చేయవలదని ప్రజలకు వారి శ్రేయస్సుకొరకే సలహా యివ్వవలసుచున్నది. ఇప్పుడు రైళ్లన్నియు క్రిక్కిరిసిన ప్రయాణీకులతో నడచుచున్నవి.

ప్రతి అక్షరము వలయు సౌగతైన

బేకలైట్ సామానులు

ఇండ్లకు:—నల్లుపెట్టెలు, ట్రేలు, కప్పులు, సాతక్లు, టంబ్లర్లు పౌడర్ బాక్సు.
ఆఫీసు—ఇంకు స్టాండులు, క్యాలెండర్ స్టాండులు, రెక్కు, మెమో పాట్లు, అక్షరాలు పిన్‌క్రేలు.
ఎలెక్ట్రిక్:—సర్క్.తాళ్ళు, సీలింగు రోజెట్సు, స్విచులు వగయిరా.
ఫర్నిచరు:- దాటిల్ క్యాప్సు, రంగెయి నక్సు, హోల్డర్లు డ్రాయిలు వగయిరా.
వ్యాపార లోగడ్డాలకు ప్రాయిదు:
మద్రాసు, ఒరిస్సాగాష్ట్రములు, మైసూరు, కొచ్చిన్, తిరువాంకూరు, పుదుక్కోట స్వదేశసంస్థానముల ఏజంట్లు:

ఆనూర్ బ్రదర్సు,
బళేపేట, బెంగుళూరు సిటీ.
పోస్టు:2768. టెలిగ్రాం: 'ANURBROS'

బియ్యం, పిండిమిల్లు యజమానులారా యెమెరీ వాడుకదారులందరికి

"అలిరాక్సు" సింతెటిక్ యెమెరీ

"అలిరాక్సు" సరియైన యెమెరీ

"అలిరాక్సు" వస్తువు దిప్పుడుపెంబువారిచేతను, ఇండియన్ రైల్వేచేతను, నైజామనికాంచేతను ఆమోదింపబడి కొనబడుచున్నది. తయారుచేయువారు:

THE SHEVROY BAUXITE PRODUCTS CO., Ltd., Yercaud P. O.

ఇతర వివరములకు:—

M/s GORDON WOODROFFE & CO., (Madras) Ltd.,
Post Box No. 42 : : MADRAS.

పొడుగుగా పెరుగుటకు

16 రోజులలో 1 మొదలు 4 అంగుళాలవరకు పిల్లవాడు పెరగవచ్చును. గ్యారంటీ ఇవ్వబడును. మీరు పొట్టిగావున్నారంటే, మీకీటంలో 200 పెరుగుదుగ్రంథులు పనిచేయునంటేనే తార్పు. టాల్సిన్‌పైన్ శాస్త్రీయప్రక్రియ. ఈ గ్రంథులను క్రమపరిచి 16 రోజులలో మీ యెత్తును పొడిగించును.

టాల్సిన్‌పైన్ బిళ్లలు ఇంగ్లండులో ఒక గొప్ప రేటుకేటరీలో ఏయారుచేయబడినవి. ఆ విధానము వైద్యులందరు తెలిసికోవచ్చును. రోజుకు 2 బిళ్లలు వంతున 16 రోజులు తినినానును. అంగళాలు అంగళాలుగా నేడుమెత్తు పొడుచున్నట్లు గమనింపగలరు. అనేకమంది యీ గ్రంథుల ఆహారమువల్ల యేర్పడిన పరిణామము లను అర్థంచేసికొన్నారు.

టాల్సిన్‌పైన్ గ్రంథుల ఆహారపు ప్రతి ప్యాకెటులో గ్యారంటీ పంపబడును.

ఇతర అనుకరణలు తినికోవద్దు. టాల్సిన్‌పైన్ Talspine పేరు చూచి తీసికొనుడు.

ఒకటి ప్యాకెటు రు. 5-8 పోస్టేజి ప్యాకింగు రు. 1/- అదిక్కము.

రోజూ ఎక్కువ అర్జన్సీతోపాటు అయాచితమైన అనేక యోగ్యతాపత్రాలు వస్తున్నవి.

MADE IN ENGLAND
TALSPINE
GLAND FOOD TABLETS

డిస్ట్రిబ్యూటర్లు:
ది బ్రిటిష్ ప్రింటింగ్ కంపెనీ,
నవాబ్ బిల్డింగు, థామస్ బక్ అండ్ సన్సు లిమిటెడ్ యెదుట
Dept (A-M.) 327. హార్నబీరోడు, బొంబాయి



జిల్లా ఏజంట్లు కావలెను.

ఇండియన్ బ్యాంక్ లి.

హెడ్డాఫీసు:
"ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు"
నార్తుబీచిరోడ్, మదరాసు.

బ్రాంచీలు:
యెస్‌ప్లనేడ్, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయనగర్, మౌంటురోడ్డు, పరకువాకం, బొంబాయిలోను, మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనస్థలాల్లో బ్రాంచీలు నడపబడుచున్నవి. ఆదాయపన్ను చేసి. చందా వేయబడిన

మూలధనము రు.	60,00,000
చెల్లించినమూలధనము ..	33,66,022
రిజర్వుఫండు ..	35,00,000
30-6-45 తేదికి డిపాజిట్లు	12½ కోట్లు

అన్నిరకముల బ్యాంకింగు వ్యాపారము చేయబడును

వివరములకు బ్యాంకు యే బ్రాంచీనైనవారి తెలిసికొనవచ్చును.

ఎన్. గోపాల అయ్యర్,
శెక్రటరీ.

B.N 101.



కుష్ఠం

బొల్లి, సెగ, సవాయి, మొదలైన సకల మేహములకు
గ్యారంటీ చికిత్స.
10 రోజులలో క్యాపులాగులు. యోగ్యతాపత్రములు ఉచితము
రెడ్డి అండ్ కో (రిజిస్టర్డు)
గోపాలపురము, తణుకు.

డి. ఎం. ఎం. స్పెషల్ జవ్వాది వత్తులు

జవ్వాదివత్తులలో శ్రేష్ఠమైనవి (రిజిస్టర్డు)

ఆహ్లాదకరమైనవి - మంచి పరిమళయుతమైనవి
అంటువ్యాధులను రానీయవు

దేవాలయములు, మశీదులు, చర్చీలలోని పూజలకు అవసరమైనవి. పవకగదులలోను, విందులలోను, చావడిలోను భోగకరములైనవి. ఒకసారి వాడిన వీటి గుణము మీకే తెలియును. ఒక శేరు (24 తులా) రు. 12/- పోస్టేజి వేరు.

ట్రేడ్ మార్కు

ఎం. ముద్దన్న అండ్ సన్సు,
158, అవెన్యూరోడు, బెంగుళూరుసిటీ.
పర్ ఫ్యూమర్సు
జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

W. P. S. M. M. 1

మహామ్స్ పిల్సు

అసలైన దాంపత్యసౌఖ్యమునకు

హానిలేకయే చురుకుగాను, గ్యారంటీగాను పనిచేయును. పిన్నలు పెద్దలుకూడ ఉపయోగింపవచ్చును. సంపూర్ణయౌవనమునకు పదిమాత్రలుగల ఒకపెట్టె చాలును. ఏ వయసులోనైన, యే సమయాన గూడ ఒక మోతాదు అయినప్పటికి అద్భుతంగా గుణమిచ్చును. "మహామ్స్ పిల్సు" అనగా - పేరొందిన డాక్టరు మహామ్స్ సైట్ పిల్సు - ఈనాడే తీసికొనుట ప్రారంభించి, నిండు యౌవనము దాంపత్యసౌఖ్యము నెయకు పొందకూడదు. ధర పెట్టె 1-కి రు. 10 పోస్టేజి ప్రత్యేకము. అందరు పెద్దకమిస్టులవద్ద దొరకును.

ఏజంట్లు: అప్పా అండ్ కో., 286, చైనాబజారురోడ్డు, మద్రాసు

వజ్రములు సురజ్మల్స్

313, ఎస్‌ప్లనేడ్ మద్రాస్

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra PatrikaPress, No. 7, Thambu Chetty Street, G. T. Madras.

రాష్ట్రవార్తలు

విశాఖపట్నం

ఇ. కిరణ్‌కుమార్ అధ్యక్షుడుగను, జి. అప్పలరాజుగారు కార్యదర్శిగను విద్యార్థి కాంగ్రెసు ఎన్నికలు మల్లుమూడివరావు గారి అధ్యక్షతన జరిగినవి.

విశాఖపట్నం హార్బర్ అండ్ పోర్టు కార్మికసంఘ సమావేశము ఆగస్టు 29 న యడ్లరాజు శ్రీశైలమల్లికార్జునరావుగారి అధ్యక్షతన జరిగినపుడు పోర్టుకార్మికుల ప్రమోషన్లను గురించి తీర్మానించారు.

మిసెస్ ఏ. వి. యన్. కళాశాలపోస్టు మెంటువారు నేన్నేటి విశ్వనాథంగారికి ఈ 21 న అల్పాహార విందుచేశారు. విందు తిరువాలి, జి. యస్. ప్రసాదరావుగారి అధ్యక్షతన విద్యార్థుల సమావేశము జరిగింది. విద్యార్థులంతా ముఖ్యంగా హిట్లరీతి పనిచేసి, బ్రిటిషువారు చేసిన అన్యాయాలను తెలుసుకోవలెనని విశ్వనాథంగారు చెప్పారు.

తిరుపతి

తిరుమల తిరుపతి దేవస్థాన కమిటీ సమావేశము గత 25 న వారణాసి రఘునాథ రెడ్డిగారి అధ్యక్షతన జరిగినది.

1945 ఏప్రిల్ 1 లగాయతు మూడేండ్లకు వరకుగాని, మ్యునిసిపల్ డ్రైవర్ల సీనియారిటీ పూర్తయేవరకుగాని ఏది ముందో అంతవరకున్నూ యాత్రీకుల పన్ను వసూలులో పాతికవంతు చిత్తూరు జిల్లాబోర్డుకును, ముప్పాతికవంతు చిత్తూరు మ్యునిసిపల్ కౌన్సిలుకును చెందునట్లు ఇటీవల యీ రెండు సంస్థల అధికారులను సమావేశమై తీర్మానించుకున్నారు.

ఈ చుట్టుపక్కల అడవి ఉన్నప్పటికీ తిరుపతిలో కట్టెల కొటకం ఓ నాటికీ తీరేట్టు కన్పించదు.

యం. ఆనంతశయనంగారి అధ్యక్షతను గత 21 న విద్యార్థి కాంగ్రెసు, సమావేశం జరిగింది. విద్యార్థి కాంగ్రెసువారు, నెహ్రూ, ప్రకాశం నిధులకు పైకం వసూలు చేసిపంపారు.

ఆత్మకూరు

తాలూకా బోర్డు ప్రాథమికోపాధ్యాయుల యూనియన్ కార్యవర్గసభ గత 26 న జరిగింది. ప్రాథమికోపాధ్యాయుల జీతాలు ప్రతినెలా మొదటి వారంలో బట్వాడాచేయాలి. ప్రయాణ భృతులను గవర్నమెంటు నిర్ణయించిన ప్రకారం శాంక్షన్ చేయాలి. అని జిల్లాబోర్డు వారిని కోరారు. బి. ఒ. 1758 లో నిర్ణయించబడిన 'రివైజ్‌డ్ స్కీములో ట్రైనింగ్ పొందిన' అను మాటలు తొలగించి అందరు హయ్యర్ గ్రేడ్ టీచర్లను యస్. యస్. యల్. సి. ప్యాసయితే, సెకండరి గ్రేడ్ ట్రైనింగ్ పరీక్షకు కూర్చునేందుకు పై జి. ఓ. ను సవరించాల్సిందిగా ప్రభుత్వవారినీ, విద్యాశాఖాధికారులను కోరారు.

గుడివాడ

కె. ఎల్. శర్మగారి అధ్యక్షతను ఈ 3 న విద్యార్థి కాంగ్రెస్‌వారు సమావేశమైనారు. కె. ఎల్. శర్మగారు అధ్యక్షులుగా, పి. జయరామ్‌గారు కార్యదర్శిగా కార్యవర్గం ఎన్నికలు జరిగినవి.

కేతవరపు లక్ష్మీనరసింహారావు గారి అధ్యక్షతను ఈ 6 న కాంగ్రెస్, యువజనకాంగ్రెస్‌లవారు కులకర్ణి, సూరపనేని శేషగిరిరావుగార్లను సన్మానించారు. ఎన్. వి. ఎస్. ప్రసాద్ మున్నగువారు మాట్లాడారు.

పువ్వుల పార్థసారథిగారి అధ్యక్షతను ఈ 2 న కళావంతుల సంఘసంస్కరణసభ జరిగింది. చిత్తజల్లు నాగయ్య, తీగల వెంకటేశ్వర్లుగార్లు మాట్లాడారు. సంఘ సంస్కరణకు సంబంధించిన కొన్ని తీర్మానాలు చేశారు.

మదనపల్లి

థియసాఫికల్ కాలేజి హైస్కూలు ఉపాధ్యాయ సంఘవార్షిక సమావేశంలో బి. ఆర్. కుమార్ గారు అధ్యక్షుడుగను, సి. సుబ్బరావుగారు ఉపాధ్యక్షుడుగను, యస్. కె. గోపీనాథరావుగారు కార్యదర్శిగను, శ్రీపతులు కె. సుబ్బరామప్ప, యస్. త్రినివాసన్, కె. కృష్ణమూర్తి రావు, సి. నారాయణ అయ్యంగార్ సభ్యులుగను యెన్నికలు జరిగినవి.

సబ్ కలెక్టర్ ఆర్. యస్. ఇసాక్‌గారిని (ఐ. సి. యస్.) కేంద్ర ప్రభుత్వ ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ శాఖకు అండర్ శెక్రటరీగా నియమించినట్లైనది.

నూజివీడు

అఖిలభారత విద్యార్థికాంగ్రెసు ఉపాధ్యక్షులు రవీంద్ర వర్మగారూ, ఆంధ్రరాష్ట్ర విద్యార్థికాంగ్రెసు అధ్యక్షులు కొండపల్లి కృష్ణారెడ్డిగారూ ఆగస్టు 30 న యిక్కడికివచ్చారు. కస్తూరీదేవి జాతీయ పాఠశాల ఆవరణలో జరిగిన విద్యార్థుల సమావేశంలో రవీంద్రవర్మగారు విద్యార్థి కాంగ్రెసు విద్యార్థి ఫెడరేషన్‌ల తారతమ్యం మున్నగు విషయాలను మాట్లాడారు. దశిక సూర్యప్రకాశరావుగారు వర్మగారి ఉపన్యాసాన్ని తర్జుమాచేశారు.

గిద్దలూరు

సిపితల రంగారెడ్డి, వైసాని సత్యనారాయణ, ఈదుల బలరామిరెడ్డిగార్లు కంభంపర్కాలో బెస్తవారిపేట, పోమవారపుపేట, జంగంపుంట్ల, లింగోజిపల్లె, కందులాపురం, గ్రామాల్లో సంచారం చేశారు. కాంగ్రెసునిధికి విరాళాలను వసూలుచేశారు. అతిరాక్షసులందరూ, ఓటరులుగా చేరాలనీ, రాబోయే ఎన్నికలలో కాంగ్రెసుకు దిగ్విజయం చేకూర్చాలనీ ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

కలరా మళ్లీ ఇక్కడ తలెత్తింది. నలుగురికి వ్యాధిసోకింది. గత 6 మాసాల్లో రెండవ పర్యాయం కలరా రావడం. గమక ప్రజలు భయపడుతూన్నారు.

కాకినాడ

మునిసిపల్ పనివారల సర్వసమావేశము ఆగస్టు 31 న పొన్నాడ మార్కండేయరాజుగారి అధ్యక్షతన జరిగినది. కార్యదర్శి లక్ష్మణరావు గుంటూరులో జరిగిన మహాసభ వైనం తెలిపారు. రామచంద్రంగారు, మార్కండేయరాజుగారు పనివారల కోర్కెలను గురించి ఉపన్యసించారు. కార్మికులకు ఇప్పటి జరుగుబాటు పరిస్థితులనుసరించి జీతాల స్కేలును నిర్ణయించాలని, ఒక ఎడ్జుడికేటరును నియమించాలని సర్కారును కోరుతూ తీర్మానించారు. పనివారల కష్ట సుఖాలను గురించి ఇంకా తీర్మానాలు చేశారు.

పాలకొల్లు

ఆంధ్రబ్యాంకుశాఖ ఒకటి నిన్ననిచట స్థాపించబడినది. భీమవరం కాలేజి ప్రిన్సిపాల్ మామిడిపూడి వెంకటరంగయ్యగారు ప్రారంభోత్సవం చేశారు. అంతకుముందు బ్యాంకు జనరల్ మేనేజర్ వారణాసి కృష్ణమూర్తిగారు బ్యాంకు అభివృద్ధి వివరములు తెలిపిరి. పట్టణ ప్రముఖులు, వర్తకశిఖామణులు, బ్యాంకు డైరెక్టర్లు సభకు వచ్చారు. సభానంతరం అల్పవిందు చేయడమైనది.

ఒంగోలు

తాలూకా పొగాకు రైతులసభ నా. వెంకయ్యగారి అధ్యక్షతను జరిగింది. ఎం. వెంకయ్య, డి. రామకృష్ణారెడ్డి, బి. సుబ్బారావుగార్లు మాట్లాడారు. పొగాకువారు పోయటం దగ్గర నుంచీ అమ్మేవరకూ రైతులపై విధించిన పరతులు అక్రమాలనీ చట్టం సవరణచేయాలనీ సెంట్రల్ గవర్నమెంటువారిని కోరారు.

అనకాపల్లి

మ్యునిసిపల్ హైస్కూలు ప్రధానాంధ్రోపాధ్యాయులు శ్రీ జనమంచి సీతారామస్వామిగారికి కవిసన్మానం జరిగింది. సభకు మంగిపూడి కామయ్యగారు అధ్యక్షతవహించారు. నూటపదహార్లు, రుక్మాలువలు, 'మధురకవి' అనే బిరుదూ సమర్పింపబడినవి. బి. మోహనరావు, ఎం. వి. కొండలరావుగార్లు మాట్లాడారు.

పత్తికొండ

ఎం. రామసుబ్బయ్యగారి అధ్యక్షతను గోరక్షణసంఘ సమావేశం జరిగింది. హోసూరు శ్రీరాములు, తొమ్మండ్రల లక్ష్మీనరసయ్యమున్నగువారు గోరక్షణముగూర్చి మాట్లాడారు. సంఘ స్థాపనకు సభలో కొందరు విరాళాలు ఇచ్చారు.

నంద్యాల

బి. వెంకటరెడ్డిగారి అధ్యక్షతను విద్యార్థి కాంగ్రెసువారు జరిపిన సభలో అ. భా. వి. కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రవీంద్రవర్మగారు విద్యార్థికాంగ్రెస్ ఆదర్శాలను మాట్లాడారు. నరసింహదేవర సత్యనారాయణగారు వర్మగారి ఉపన్యాసాన్ని తర్జుమాచేశారు.

గుంతకల్లు

యం. యస్. యం. రైల్వే పనివారి యూనియను తరపున సర్వీస్ సెక్యూరిటీ వారి సభలు ద్రోణాచలం, ధర్మవరము, బళ్లారి, హుమ్నాపేట, గుత్తి, రాయచూరు, గుంతకల్లులలో జరిగినవి. పనివారిను తీసివేయరాదనిన్నీ, రైల్వే ఫెడరేషనువారి తీర్మానాలను ఆమోదిస్తూనూ ఆ సభల్లో తీర్మానాలు చేశారు.

గూడూరు

పల్లమిట్ట మైకానిలో 1-3-45 న పాతశోట పరిలి నల్లారోశయ్య (ఫ్లాస్టింగ్ మేస్త్రీగా 15 సం॥ పనిచేశాడు.) కు ఎడమచేతి వేళ్లు పోయినవి. ఆగస్టు 30 న గూడూరు గవర్నమెంటు డాక్టరు తనిఖీ చేశాడు. అతనికి సంపాదనలో సగంఇవ్వవచ్చునని నిర్ణయం చేశాడు.

పొన్నూరు

ఆర్యవైశ్య యువజనసంఘ రజతార్థ వార్షికోత్సవము కాకరపర్తి భావనారాయణ శ్రేష్ఠిగారి అధ్యక్షతన జరిగినది. స్వాగతానంతరము అధ్యక్షుడు దేశపరిస్థితులను గురించి ముచ్చటించారు. సుభాస్ బోసు మృతికి పరితపిస్తూ సభవారు పరామర్శ తీర్మానం చేశారు.

కడప

జిల్లామేజస్ట్రేటు యం. శేషాద్రిగారి అధ్యక్షతన రోడ్ ట్రాఫిక్ బోర్డు ఆగస్టు 30 న సమావేశమైనది. కంపెనీకి 20 బస్సుల వంతున 3 కంపెనీలు ఏర్పడి వచ్చేసంవత్సరంలోపల పనిచేయవలసును.

శ్రీ సుద్దపల్లె రామచంద్రారెడ్డిగారి విజ్ఞప్తిని వేలన కమిటీ గత 21 న యం. శేషాద్రి (కలెక్టరు)గారి అధ్యక్షతన సమావేశమైనది. చిన్న తరగతులలో చదివే విద్యార్థులకు ఎక్కువ మందికి వేతనాలు ఇవ్వాలని తీర్మానించారు.

అనంతపురం

హిందీ అభిమానులు ఈ 25 న హిందీ ప్రేమీమాండలిని స్థాపించారు. కె. ఎస్. రాఘవాచార్యులుగారు అధ్యక్షులుగా, ఎన్. శంకరశాస్త్రిగారు కార్యదర్శిగా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉచిత హిందీ పాఠశాల స్థాపించుటకు తీర్మానించారు.

బెజవాడ

నారికేళ వ్యాపారిసంఘ ప్రథమ వార్షికోత్సవము కట్లూరి సుంద్రబాలిగారి అధ్యక్షతన హిందూ హైస్కూల్ భవనంలో జరిగినది. పోతిన గణపతిరావు పాత్రుడుగారు సభను ప్రారంభించారు. హిందుస్థానీ గానంతో సభ ముగిసినది.

సరసరావుపేట

పురపాలక సంఘం సమావేశమైనపుడు ఆటస్థలము, వసతిగృహముల కనుకూలంగా మ్యునిసిపల్ హైస్కూలును మరొకచోటికు మార్చునట్లు తీర్మానించారు.

చెన్నూరు

మళ్లీ కలరా వ్యాపించింది. ఆగస్టు 29 నుంచీ 31 వరకూ 5 గురికి సోకింది. ఇద్దరు చనిపోయారు. కలరా తగిలిన గ్రామాలలో కొన్ని యిళ్లు ఖాళీచేశారు. 150 మంది గ్రామం విడిచినారు.

అమలాపురం

స్థానికనాన్ గెజిటెడ్ గవర్నమెంటు విద్యాశాఖ వుద్యోగుల సమావేశం ఈ 3 న జరిగింది. కరువుభత్యం మొదలయినవి జీతాలలో కలిపివేయాలని తీర్మానించారు.

మురమళ్ల

అమలాపురం తాలూకా మురమళ్లలో బలంకుపోలకరం ఫిర్కా రా. డె. పా. కార్యాలయం స్థాపితమైనది. దశరథరామచంద్ర వర్మ, బాట్లా రఘుపతిరాజుగారలు కార్యదర్శులుగా ఎన్నిక అయినారు.

పెంటపాడు

ఇక్కడ కలరా ప్రబలినది. ఆగస్టు 8 దాకా, కలరా 15 మందికి సోకి 8 మంది మరణించారు.

హిందూపురం

ఎ. ఎం. లింగన్నగారి అధ్యక్షతను ఆగస్టు 26 న విద్యార్థి కాంగ్రెసు సమావేశం జరిగింది. కట్లూరు సుబ్బారావుగారు విద్యార్థులకు హితోపదేశం చేశారు. కార్యవర్గం ఎన్నికలు జరిగినవి.

యడ్లపల్లి

కట్లూరి సుబ్బయ్యగారు అధ్యక్షుడుగను, ముత్తవరపు వెంకటేశ్వర్లుగారు కార్యదర్శిగను, మరి 5 గురు కార్యవర్గ సభ్యులుగను గ్రామ రైతుసంఘం ఎన్నికలు జరిగినవి.

ఆదవాని

అస్పృశ్యతా నిర్మూలన ప్రచారము నకుగాను 'సేవ' అను నాటకము డాక్టరు అళ్ళప్పగారు రచించినది సరస్వతీ ఎమెచూర్స్‌వారు జాతీయ సాహిత్య పరిషత్తు సహాయార్థము ప్రదర్శించారు.

నారాయణరాజు వర్ధంతి

శ్రీ మాగంటి బాపినీడుగారు యిలా వ్రాస్తున్నారు: స్వర్గీయ శ్రీ దండు నారాయణరాజుగారు 1944 సెప్టెంబరు 10 న తంజావూరు జైలులో అకాల మరణమును పొందిరి. వారి ప్రథమ వార్షికోత్సవము జిల్లాలో యీనెల 10 తేది కాంగ్రెసు సంస్థల పక్షమున దిగ్విజయముగా జరిపి కాంగ్రెసుకు వారుచేసిన అశేషసేవ ప్రజల కెరిగించి కాంగ్రెసుకు బలము చేకూర్చ ప్రార్థన. వారు 25 సంవత్సరములు అనుసరించిన గాంధీజీ పంథాను ప్రజలలో ప్రచారము చేయుటయే వారి స్మారక దినమున మన కర్తవ్యము.

బొగ్గిరుకాల్వ

నెల్లూరుజిల్లాలో ఉదయగిరి తాలూకాయందు 311 ఎకరాలు ఎక్కువగ సాగు చేయుటకై బొగ్గిరుకుంటి భీమవరం చెరువు వరకు కాల్వకట్టే స్కీమును రూ 66,000 ఖర్చుతో ప్రభుత్వంవారు సస్యాభివృద్ధి విభాగం ప్రకారం మంజూరు చేసిరి.

కాని యిది లాభదాయకమని పరిశీలనలు ఋజువుచేసి, కేంద్ర ప్రభుత్వంవారు కొంత ద్రవ్యసహాయం చేయువరకు ప్రారంభింపబడదు.

మేము రు. 1,000 సవాలుచేస్తాము
ఒక అద్భుత సృష్టి
WE CHALLENGE Rs.1,000
A WONDERFUL INVENTION
MAGIC RING

మా ఉంగరం మాజికు, మెస్మరిజం పదము సహాయంతో తయారుచేయబడింది. ఇది ఇంద్రజాలంలాగా పనిచేస్తుంది. ఈ ఉంగరం పెట్టుకున్నవారెవరైనాసరే, అతడు తలచుకున్నది ఎంతకష్టమైనదైనాసరే, చేతికి చిక్కనిదైనాసరే, నెరవేరుతుంది. ఇది మిమ్మల్ని ఎట్టిజబ్బులనుండైనాసరే ఏవిధమయిన ప్రమాదాలనుండైనాసరే రక్షిస్తుంది. దుష్టగ్రహదోషమంటదు. మీరు ప్రేమ విషయాలలోను, వ్యవహారాలలోను, ఉద్యోగంలో జయం పొందుతారు. కావలసినంత డబ్బుసంపాదిస్తారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఈఉంగరం మీకు అంగరక్షగా పనిచేస్తుంది. ఒకమాటు ఉపయోగించి దీని అద్భుతఫలితాలు తెలిసికోగలరని పెట్టండి. ఖరీదు రు. 1-15-0, 3 రు 5 లు. 12 దర రు. 18 మాత్రమే. ప్యాకింగు, పోస్టేజికి రు 0-13-0 లు అదిక్కం. 2 (2-102)

పనిచేయలేదని బుజువైతే ఖరీదు వాపసుచేస్తాం.

MOHINI BHANDAR, P.B. 233, LAHORE

FREE FREE FREE
YOUTH
& MARRIAGE PROBLEMS

వివాహమైన ఏ స్త్రీగాని పురుషుడు గాని వైవాహికసమస్యల గురించి తమకు వూత్తిగా తెలియనివో క్షేమముగా నుండ గలరా? ఈ రోజులలో స్త్రీపురుషు లనేకులు తమ ఆరోగ్యమును ఆనందమును పోగొట్టుకొనుచున్నారు. శేవలము విషయపరిజ్ఞానమున వారు ఒకతరము వెనుకబడి యుండుటచేతనే. ప్రజల యోగక్షేమమునకై మేము మా పుస్తకములో సంతానము కోరిన వ్యవధిని కలుగుట, వివిధ వయసులలో పటుత్వము కాపాడుకొనువద్ధతులు. మీ అంగ నిర్మాణమందలి లోపములను జయించు మార్గములు. స్త్రీపారిశుద్ధ్యము మొదలగు వివాహ సమస్యల గురించి ఆధునిక శాస్త్ర పద్ధతులను తెల్పియున్నాము. సార్థకమగు వివాహము, సంతోషకరమగు మగతనము, జవసత్వ సంపూర్ణమగు ఆరోగ్యములకు మూలాధారమగు మానవజీవితాంశమును గురించి తెలిసికొనుటకు ఈ పుస్తకము నుపయోగించుకొనవలసినదిగా ప్రజలను మనఃపూర్వకముగా కోరుచున్నాము. విజ్ఞానవనియగు నీ పుస్తకము మీకు ఉచితముగా పంపగలము. మాకు వ్రాయండి.

HYGIENIC PRODUCTS,
P.O. Box 145, Fort, Bombay.

నరుకు కత్తులు నాగళ్లయినప్పుడు ...ట్యాంకులు ట్రాక్టర్లుగా మారినప్పుడు



బలమైన శబ్దము చేయుచు దడదడ నడచుచున్న క్రేటర్ పిల్లర్ ట్రాక్‌లు భూమిని ప్రతిధ్వనింప జేయుచున్నవి. కాని మారణ యంత్రములగు తుపాకుల గర్జనకు తోడుగా కాదు.....

సస్య శ్యామలమైన భారతదేశపు విశాల భూములపై నొక గొప్ప యిలజడి, అభ్యుదయము గాన్పట్టుచున్నది. కర్రనాగలి, తవ్వుగోల, కొడవలి, మొదలగు సాధారణ పనిముట్లు సుపయోగించి, మన వ్యవసాయదారులు సారవంతమైన భూమినుండి కొలది పంటకొరకు మిక్కుటమగు శ్రమనొంద వలసిన దినములు గతించినవి. వాని బదులు, పెద్ద పెద్ద స్టీలునాగళ్లు, హార్వెస్టర్లు, లైండర్లు ట్రాక్టర్లు, మొదలైన యంత్రము లుపయోగములోనికివచ్చి, శ్రమను తగ్గించి, పంటల నభివృద్ధి చేయుచున్నవి.

నేడు గోచరమగు రేపటి దృశ్యమిది. ఈ భవిష్యద్దృశ్యమును నిజము చేయుటకు భాగ్యవంతుల లక్షలేకాక, సాధారణ మానవులు నిలువచేసిన మొత్తములలో కూడిన కొట్లు కూడ అవసరము. విస్తారమగు ధనమును పెట్టుబడిగా వినియోగించిన కాని, భారతదేశము భాగ్యవంతులై, గొప్ప దేశములలో నొకటియని పరిగణింపబడుట కవకాశముండదని మాత్రము స్పష్టముగా గుర్తింపుము. యుద్ధానంతర వర్షములలో భారతదేశపు వ్యవసాయమునకు, పరిశ్రమాభివృద్ధికి, నీ ధనము అవసరము. రానున్న సిరిసంపదలలో భాగస్థుడవగుట కిప్పుడే తయారు కమ్ము.

రేపటికై నేడే జాగ్రత్త వహింపుము చేతనైనంత పొదుపు చేయుము

కాని నీ అవసరమునకందు బాటులోనుండు భద్రమగు మార్గములలోనే నీ నిలువ ధనమును పెట్టుబడిగా సుపయోగించుట మరువకుము.

సేవనలో సేవింగ్స్ సర్టిఫికేట్లు, ప్రభుత్వపు ఋణములు, పోస్టు ఆఫీసు సేవింగ్స్ బ్యాంకు ఎకౌంట్లు, ఇన్‌స్యూరెన్స్, కోఆపరేటివ్ సొసైటీలు, సేవింగ్స్ బ్యాంక్ ఎకౌంట్లు, భద్రమైనవి. మరియును, లాభకరమైనవి భూములు, సరకులు, ధాన్యము, తయారు వస్తువులు, సగ నాణ్యములు కొనుటలో నీ ధనమును నష్టపరచుకొనకుము. ఈ దినములలో వానికి నీవు చెచ్చించిన ధనముయొక్క విలువయుండదు. వాని ధరలను రానురాను తగ్గుట కవకాశమున్నది.

భవిష్యత్తునకై భద్రముగా నిలువ చేయుము.

గవర్నమెంటు ఆఫ్ ఇండియా పైనాన్సు డిపార్టుమెంటువారిచే ప్రచురింపబడినది. AAA 154